# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ | సంపుటి:13 | సంచిక:219 | ఆదివారం | జనవరి 05, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




లోపలి పేజీలో

ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తాం



## విశాఖ సాగరతీరంలో నేవీ డే.. ఆకట్టుకున్న సాహస విన్యాసాలు

**కుటుంబ సమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు**

-భారత నేవీ విన్యాసాలకు వేదికగా విశాఖ ఆర్కే బీచ్

-నేవీ విన్యాసాలను ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు, భువనేశ్వర్, దేవాన్ష్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

విశాఖ తీరం భారత నేవీ విన్యాసాలకు వేదికగా నిలిచింది. ఇక్కడి ఆర్కే బీచ్ లో ఏర్పాటు చేసిన నేవీ డెమో కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నేవీ విన్యాసాల నేపథ్యంలో ఆర్కే బీచ్ పరిసరాల్లో ప్రైవేటు డ్రోన్లపై నిషేధం విధించారు.

ఈ విన్యాసాల్లో వివిధ రకాల యుద్ధ నౌకలు, అత్యాధునిక వ్యవస్థలతో కూడిన లాంగ్ రేంజి యాంటీ సబ్ మెరైన్ వార్ ఫేర్ ఎయిర్ క్రాఫ్ట్ పీ8ఐ, నేవీ డోర్నియర్ విమానాలు, హాక్ జెట్ విమానాలు, సీకింగ్ హెలికాప్టర్లు, ఏఎల్ హెచ్ హెలికాప్టర్లు పాల్గొన్నాయి. హెలికాప్టర్లు రకరకాలు ఆకృతుల్లో చేపట్టిన విన్యాసాలు అందరినీ అలరించాయి. చంద్రబాబు, భువనేశ్వరి, దేవాన్ష్ ఆ విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో నేవీ బ్యాండ్ బీటింగ్ రిట్రీట్ కూడా ప్రదర్శించింది. ఇక, చీకటి పడ్డాక సముద్ర తీరానికి దగ్గరగా వచ్చిన యుద్ధ నౌకలు విద్యుత్ దీప కాంతులతో జిగేల్మన్నాయి. ఆ నౌకలను లైటింగ్ తో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు.దాదాపు 8 వేల అడుగుల ఎత్తు నుంచి పారాచూట్ సాయంతో జాతీయ జెండా, నేవీ జెండాను ఎగురవేసి ఆహూతులను అలరించారు.

## జగన్ గాలిలో కాకుండా రోడ్లపైకి వచ్చి మేంచేసిన మంచిని చూడాలి

**-మాది ప్రజాప్రభుత్వం..ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం**

**-దేశ, విదేశాల్లో అధ్యయనం ద్వారా ఏపి మోడల్ ఎడ్యుకేషన్ రూట్ మ్యాప్**

**-విజయవాడ విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పద్ధతిప్రకారం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరస్తున్నాం. హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నాం. ఎవరు అడగకుండానే ఇంటర్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం. గౌరవ పులివెందుల ఎమ్మెల్యేగారు గాలిలో కాకుండా రోడ్డుపైకి వచ్చి మేం చేస్తున్న మంచి పనులను చూడవచ్చని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాల ఆవరణలో మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... జగన్ ప్రజల్లోకి వచ్చి సమస్యలు తెలుసు కోవడంలో తప్పులేదు. ఇప్పుడు రోడ్లు కూడా మంచివి వేశాం, ఆయన నిర్భయంగా రోడ్లపైకి రావచ్చు. ఇంకా మేం చేయాల్సి చాలా ఉంది, అన్నీ చేస్తాం. జగన్ వచ్చి మేం అమలుచేస్తున్న మంచి కార్యక్రమాలు చూడా లని కోరుతున్నాం. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో మాదిరి మాది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కాదు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం.

మిగతా 2లో



## మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన లోకేష్

2



2

## భారత అణుశాస్త్రవేత్త ఆర్.చిదంబరం కన్నుమూత



## హంపి విజయం తెలుగుజాతికి గర్వకారణం

**-ప్రపంచ చెస్ విజేత కోనేరు హంపికి శాప్ ఘనస్వాగతం**

**-వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఉమెన్ ఛాంపియన్‌గా కోనేరు**

**-హంపిని కలిసి అభినందించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు**

**-రాష్ట్ర క్రీడాభివృద్ధికి సూచనలు, సలహాలివ్వాలని శాప్ ఛైర్మన్ ఆకాంక్ష**

**-త్వరలోనే సీఎం చంద్రబాబును కలుస్తానన్న హంపి**

## చంద్రబాబు గారూ, ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా?

2



**-'ఎక్స్' వేదికగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ సీఎం**

**-ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి బరితెగింపా? అంటూ మండిపాటు**

**-మేనిఫెస్టోపై ఇంతటి తేలిక తనమా? అంటూ జగన్ ఆగ్రహం**

**-'తల్లికి వందనం' పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్**

## తల్లికి దండం పెట్టని జగన్ 'తల్లికి వందనం'పై మాట్లాడటం విడ్డూరంగా ఉంది

2



**-జగన్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు**

**-పట్టిసీమ వల్ల చాలా మార్పులు వచ్చాయి**

**-మంత్రి పయ్యావుల కేశవ్**

## వైకుంఠ ఏకాదశికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు

– టిటిడి చైర్మెన్ బీఆర్. నాయుడు



ప్రజాభూమిప్రతినిధి,తిరుమల

సామాన్య భక్తులకు పెద్ద పీట భక్తులు సంయమనంతో టోకెన్లు పొంది స్వామి వారిని దర్శించుకోవాలని విజ్ఞప్తివైకుంఠ ఏకాదశి నేపథ్యంలో సామాన్య భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని దర్శించుకునేలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని టిటిడి చైర్మెన్ బీఆర్. నాయుడు తెలిపారు.

మిగతా 2లో

## పోలవరంతో తెలంగాణపై ప్రభావం.. ఐఐటీ టీంతో నివేదిక తయారీకి రేవంత్ ఆదేశం



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. సమావేశంలో పాల్గొన్న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణపై పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీం తో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.2022 లో 27 లక్షల క్యూసెక్ ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు సీఎంకి వివరించారు అధికారులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

మిగతా 2లో

## దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణాన్ని పట్టించుకోని గత ప్రభుత్వాలు

**-గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘనత బిజెపిదే**

**-గ్రామీణ భారత్ మహోత్సవంలో మోదీ ఘాటు విమర్శలు!**



న్యూఢిల్లీ: దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దిల్లీలో నిర్వహించిన 'గ్రామీణ భారత మహోత్సవం 2025' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. వెనకబడిన వర్గాలైన ఓబీసీ, ఎస్టీ, ఎస్సీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అందుకే గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయని అన్నారు. దీనితో సహజం గానే పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య ఉన్న అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు.దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని ప్రధాని చెప్పారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## పోలవరంతో తెలంగాణపై ప్రభావం.. ఐఐటీ టీంతో నివేదిక తయారీకి రేవంత్ ఆదేశం

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎంకు తెలియజేశారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలంగాణ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## జగన్ గాలిలో కాకుండా రోడ్లపైకి వచ్చి మేంచేసిన మంచిని చూడాలి

మొదటిపేజీ తరువాయి

ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు తెలుసుకుంటున్నాం. గత ప్రభుత్వ తప్పుల రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుంది. 4వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల పెన్షన్ అందజేస్తున్నాం. గత ప్రభుత్వం మూసివేసిన అన్నక్యాంటీన్లు తెరిచాం. ఉచిత గ్యాస్ పథకాన్ని ఇప్పటికే అమలుచేస్తున్నాం.

### ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుపరుస్తాం

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేస్తున్నాం. అంతర్జాతీయంగా టాప్ -100 వర్సిటీల్లో ఏపి విశ్వవిద్యాలయాలను నిలపడానికి ప్రయత్నిస్తున్నాం. ఉన్నత విద్యావంతుడ్ని హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ గా నియమించాం, మిగతా విశ్వవిద్యాలయాలకు కూడా మంచి విసిలను ఎంపికచేసే పనిలో సెర్చి కమిటీలు ఉన్నాయి. రాష్ట్రాన్ని నాలెడ్జి సొసైటీగా, నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాం. ప్రభుత్వరంగంతోపాటు ప్రైవేటురంగంలో పలు ప్రఖ్యాత విద్యాసంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి. యువగళం పాదయాత్రలో ఇంటర్ విద్యార్థులు తనను కలిసినపుడు తమ తల్లిదండ్రులు ప్రైవేటు కాలేజీలకు పంపలేక ప్రభుత్వ కాలేజిల్లో చేరుతున్నామని చెప్పారు. ప్రైవేటుకు దీటుగా సౌకర్యాలు, కరిక్యులమ్ మెరుగుపర్చాలని కోరారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైన జూనియర్ కాలేజీల్లో ఉచితంగా టెక్స్ బుక్స్ ఇచ్చాం, ఈరోజు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాం.

### ఏపి మోడల్ ఎడ్యుకేషన్ కు రూట్ మ్యాప్

నాలెడ్జి సొసైటీలో హెచ్ఆర్ డి కీలక పాత్ర పోషి స్తుంది. అటువంటి శాఖను తాను చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నాను. కెజి నుంచి పిజి వరకు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నాం. ఇతరరాష్ట్రాలు, దేశాల్లో మెరుగైన విద్యా విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. గతంలో మాదిరి ఏకపక్షంగా కాకుండా యూనియన్లతో చర్చిస్తున్నాం. వాస్తవంగా విద్యార్థులకు ఏంకావాలో తెలుసుకున్నాకే నిర్ణయాలు తీసుకుంటున్నాం. తాను పాఠశాలలు, లైబ్రరీ ఆకస్మిక తనిఖీలకు వెళ్లి విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నాను. ఎపి మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్ కు రూట్ మ్యాప్ తయారైంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కరిక్యులమ్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దే బాధ్యత నాది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రైవేటుకు దీటుగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు.

## మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- జీవితమనే పరీక్షను జయించటమే విద్యార్థులకు అసలైన సవాల్ కావాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షల కోసం జీవితాన్ని పణంగా పెట్టొద్దని ఆయన పిలుపునిచ్చారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం హామీ ఎన్నికల ముందు ఇవ్వకపోయినా అమలు చేశామని తెలి పారు. తాము రోడ్లు బాగుచేస్తున్నా కాబట్టే ఇప్పుడు పులివెందుల ఎమ్మెల్యే రోడ్డెక్కుతానంటున్నాడని ఎద్దేవాచేశారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రజల్లో నమ్మకాన్ని పెంచి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌తో విద్యావ్యవస్థకు గత వైభవం తెస్తామని లోకేశ్ స్పష్టంచేశారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి నారా లోకేశ్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు నేటి నుంచి మధ్యాహ్న భోజనం అందనుంది. రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ఈ ఏడాది 27.39 కోట్లు, వచ్చే విద్యా సంవత్సరానికి 85.84 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశారు.గాజులు తొడుక్కున్నారా, ఆడపిల్లలా ఏడవొద్దు అంటూ మహిళల్ని తక్కువ చేసి చూపే సినిమా డైలాగులు సరికాదని నారా లోకేశ్ అన్నారు. కేజీ నుంచి పీజీ వరకూ మహిళల్ని గౌరవించే చర్యలకు శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం లేకనే ప్రైవేటు విద్యాసంస్థలకు పిల్లల్ని తల్లిదండ్రులు పంపుతున్నారని విమర్శించారు. కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యాలయాలను ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు.వచ్చే పరీక్షల్లో విద్యార్థులకు మార్కులు తగ్గితే, శాఖా పరంగా తనకూ మార్కులు తగ్గినట్లేనన్నారు. విద్యా శాఖ తాను తీసుకుంటానంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టంతో కూడుకున్న శాఖని ఆశ్చర్యం వ్యక్తం చేశారని గుర్తుచేశారు. విద్యాలయాలు రాజకీయాలకు దూరంగా ఉండేలా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన చర్యలు తీసుకున్నామన్నారు. నేటి తరం విద్యార్థులు భవిష్యత్తు జాబ్ క్రియేటర్స్‌గా మారేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనలకు విద్యార్థుల్ని తరలించే చర్యలకు స్వస్తి పలికామన్నారు. 10వ తరగతి వరకూ తానూ యావరేజ్ విద్యార్థినేనన్న లోకేశ్, ఇంటర్‌లో తనను ఇప్పటి మంత్రికి నారాయణకు చంద్రబాబు అప్పగించటంతో తన విద్యా విధానంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. విజన్ 2047 సాకారం కోసం విద్యా శాఖతో పాటు అన్ని శాఖలు ఎంతో కష్టపడాలని కోరారు. ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం చేసే యుద్ధంలో విద్యార్థులు, పోలీసులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి కుటుంబాలను నాశనం చేస్తుందని గ్రహించి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. 'గంజాయి వద్దు బ్రో' నినాదం అందరి విధానం కావాలని లోకేశ్ సూచించారు. విజయవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంత్రి లోకేశ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

## హంపి విజయం తెలుగుజాతికి గర్వకారణం

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-


ప్రపంచ మహిళా చెస్ విజేత, తెలుగుతేజం కోనేరు హంపిని మంగళగిరి నియోజకవర్గం కొలను కొండలోని వారి నివాసంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గారు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ న్యూయార్క్‌లోని వాల్‌స్ట్రీట్‌లో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్-2024లో కోనేరు హంపి ప్రపంచ విజేతగా నిలిచిన విషయం విధితమే. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ ఆమెను కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రపంచ మహిళా చెస్ విజేతగా నిలిచి తెలుగుజాతి కీర్తిప్రతిష్టతలను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేశారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి యువతకు స్ఫూర్తినివ్వాలని కోరుతూ శాప్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ హంపి విజ యం ఆమె పట్టుదల, అంకితభావం, సంకల్పానికి నిదర్శనమని, ముఖ్యంగా యావత్ తెలుగుజాతికి గర్వకారణమని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాలసీలను శాప్ ఛైర్మన్ ఆమెకు వివరించారు. ఏపీ క్రీడాభివృద్ధికి మీ సూచనలు, సలహాలు అందజేయాలని శాప్ ఛైర్మన్ ఆకాంక్షించారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గారిని కలుస్తానని, ఏపీ క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆమెకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు.


## దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణాన్ని పట్టించుకోని గత ప్రభుత్వాలు

మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని ప్రధాని పేర్కొన్నారు.కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందని మోదీ అన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు.గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు.పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పీఎం-కిసాన్ పథకం కింద కేంద్రం రైతులకు రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

## ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలను ఈ ప్రభుత్వం తీర్చిదిద్దుతుంది





ప్రజా భూమి పలాస: సమానత్వం విద్యార్థి దశనుండే ప్రారంభం అవ్వాలి..గోవిందపురం ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం లాంఛ నంగా ప్రారంభించిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ అధ్యక్షులు సురాడ మోహన్ రావు మరియు టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తో కలిసి అయిన శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని... మంచి ఉద్యోగం వస్తే మీ కుటుంబాన్ని మంచిగా చూసుకోవచ్చని, ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలను ఈ ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని, జీవితంలో గెలుపు ఓటములు సహజమని, పరీక్షలు తప్పినందుకే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకే ప్రముఖుల పేర్లతో పథకాలు ప్రారంభించామని, సమానత్వం విద్యార్థి దశ నుంచే ప్రారంభం కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అమలపాడు మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోవింద పాపారావు, రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ చింత నారాయణ, గరుడుభద్ర తెలుగుదేశం నాయకులు రాపాక శాంత మూర్తి, కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు గారూ, ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా?: వైఎస్ జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి బరితెగింపా? మేనిఫెస్టోపై ఇంతటి తేలిక తనమా? ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా టేక్ ఇట్ గ్రాంటెడ్‌గా తీసుకుంటారా? లక్షలమంది తల్లులకు, పిల్లలకు, రైతులకు ఇంతటి ద్రోహం తలపెడతారా? అంటూ జగన్ ట్వీట్ చేశారు. "అధికారంలోకి వస్తే 'తల్లికి వందనం' అని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే అంతకుముందు మేం ఇస్తున్న 'అమ్మ ఒడి' పథకాన్ని సైతం ఆపేశారు. వరుసగా కేబినెట్ సమావేశాలు జరుగుతున్నాయి కానీ, తల్లికి వందనం పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారో నిర్దిష్టంగా చెప్పలేదు. తీరా ఈ ఏడాదికి ఇవ్వమని కేబినెట్లో తేల్చిచెప్పేశారు. ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా? ఇంతకన్నా పచ్చి దగా ఏమైనా ఉంటుందా? చంద్రబాబుగారూ... ఎన్నికల వేళ మీరు, మీ కూటమి నాయకులు రాష్ట్రంలోని ప్రతిచోటా 'తల్లికి వందనం'పై చేసిన ప్రచారం అంతా ఇంతాకాదు. ఇంటింటికీ తిరిగి కనిపించిన ప్రతి పిల్లాడినీ పట్టుకుని నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు అన్నారు. ఇద్దరుంటే రూ.30వేలు ఇస్తామని, అదే ముగ్గురు ఉంటే రూ.45వేలు ఇస్తామన్నారు. నలుగురు ఉంటే రూ.60వేలు అన్నారు. ప్రజలకు మీరుచేసిన వాగ్దానం, మీరు చెప్పిన మాటలు ఆడియో, వీడియోల రూపంలో సాక్ష్యాధారాలుగా ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో ఉన్నాయి. వైసీపీ హయాంలో 44.48 లక్షల మంది తల్లులకు, దాదాపు 84 లక్షల మంది పిల్లలకు, రూ.26,067 కోట్లను మేము అందించి, అత్యంత విజయవంతంగా అమలుచేసిన అమ్మ ఒడిని ఆపేసినా, మీరు ఇస్తామన్న పథకం వస్తుందేమోనని బడికి వెళ్లే ఆ పిల్లలు, వారి తల్లులు ఈ 7-8నెలలుగా ఎదురుచూస్తూనే ఉన్నారు. చివరకు వారి ఆశలపై నీళ్లు జల్లి, ఈ ఏడాది ఇవ్వమని నిస్సిగ్గుగా చెప్తున్నారు. ప్రజలకు ఒక మాట ఇచ్చి, దాన్ని నమ్మించి, వారి ద్వారా అధికారాన్ని తీసుకుని, ఇప్పుడు ఇవ్వలేమంటూ ఎలాంటి సంకోచం లేకుండా చెప్తున్నారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం మీకు అలవాటుగా మారిపోయింది.

ఇక 'రైతు భరోసా' తీరు కూడా అలానే ఉంది. ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లు అయిపోతున్నా ఇవ్వకుండా గడిపేశారు. అదిగో, ఇదిగో అంటూ లీకులు ఇస్తున్నారు కాని, ఇప్పటివరకూ రైతులకు పెట్టుబడి సహాయం కింద ఒక్కపైసా ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చిన ఆ ఏడాదే 2019 అక్టోబరులో ప్రారంభమై, అప్పటినుంచి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం రూ.13,500 చొప్పున 53.58 లక్షల రైతుల చేతిలో, రూ.34,378కోట్లు మేము పెట్టాం. కేంద్రం ఇచ్చేది కాకుండా మీరు ఏడాదికి రూ.20వేలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఖరీఫ్ అయిపోయిందీ, రబీకూడా అయిపోయింది. ఒక్కపైసా ఇవ్వలేదు. ఇన్ని కేబినెట్ మీటింగ్‌లు పెట్టుకున్నా... ఎప్పుడు ఇస్తారో చెప్పడంలేదు. ఇది రైతులను నిలువెల్లా మోసం చేయడం కాదా? రైతులకు పెట్టుబడి సహాయం లేదు, కనీస మద్దతు ధరా అందడంలేదు. ఉన్న ఉచిత పంటలబీమాను రద్దుచేశారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. సంక్షోభంలో ఎవరైనా రైతులు దురదృష్టవశాత్తూ ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందడంలేదుకదా, కనీసం పరామర్శకు కూడా నోచుకోవడం లేదు. ప్రతి పిల్లాడికి రూ.15వేలు చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే, అంతమందికీ అన్న తల్లికి వందనం అయినా మోసమే, రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20వేలు ఇస్తామన్నదీ మోసమే, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ రూ.18వేలు అయినా మోసమే, నిరుద్యోగభృతి కింద ప్రతి పిల్లాడికీ రూ.36వేలు అయినా మోసమే. 50 సంవత్సరాలు నిండిన ప్రతి అక్కకూ రూ.48వేలు అయినా మోసమే, ఇంటింటికీ సేవలు అందిస్తూ మంచికి అర్థం చెప్పిన వాలంటీర్లకూ మీరు చేసింది మోసమే. ఈ మోసాలు అన్నింటికీ తోడు, మీ పాలనలో ప్రజలపై ఛార్జీలతో బాదుడే బాదుడు కనిపిస్తోంది. ప్రతి అడుగులోనూ స్కాంలే. ఇసుకను వదలడంలేదు, మద్యాన్ని వదలడంలేదు. చంద్రబాబు గారూ... రోజులు గడుస్తున్నకొద్దీ, మీరు చేస్తున్న మోసాలు ఒక్కొక్కటీ బయటకు వస్తూనే ఉన్నాయి. ఇవి ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తున్నాయి. ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి, వారి గొంతుకై నిలుస్తుంది. ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం వారి తరఫున నిలబడుతుంది" అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## భారత అణుశాస్త్రవేత్త ఆర్.చిదంబరం కన్నుమూత

ముంబై:భారతదేశానికి చెందిన ప్రముఖ అణుశాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం (88) శనివారం ఉదయం కన్నుమూశారు. ముంబయిలోని జస్‌లోక్ ఆస్పత్రిలో శనివారం వేకువ జామున 3 గంటల 20 నిమిషాలకు రాజగోపాల చిదంబరం తుదిశ్వాస విడిచారని అణు ఇంధన శాఖ వెల్లడించింది.రాజగోపాల చిదంబరం చెన్నైలో జన్మించారు. మద్రాస్ యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తి చేశారు. 1962లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి పీహెచ్‌డీ సాధించారు. 1974లో జరిపిన పోఖ్రాన్-1, 1998లో నిర్వహించిన పోఖ్రాన్- 2 అణు పరీక్షల్లో కీలకంగా పనిచేశారు. అలాగే బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డైరెక్టర్‌గానూ పనిచేశారు. అణుశక్తి కమిషన్‌కు ఛైర్మన్‌గానూ రాజగోపాల చిదంబరం సేవలు అందించారు. అణుశక్తి విభాగం కార్యదర్శిగా, భారత ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా పనిచేశారు. అణ్వాయుధాల రూపకల్పనలో రాజగోపాల చిదంబరం ముఖ్యపాత్ర పోషించారు. ఈ క్రమంలో దేశానికి ఆయన చేసిన సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది.

## తల్లికి దండం పెట్టని జగన్ 'తల్లికి వందనం'పై మాట్లాడటం విడ్డూరంగా ఉంది

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తల్లికి దండం పెట్టని జగన్ 'తల్లికి వందనం' పథకం గురించి మాట్లాడటం విడ్డూరమని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. 9 వేల మంది పోలవరం నిర్వాసితులకు దాదాపు వెయ్యి కోట్ల రూపాయలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా సీఎం సూచనలతో విడుదల చేశామని వెల్లడించారు. ఎన్నో ఇతర ప్రాధాన్యాలు పక్కన పెట్టి మరీ పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లించామని తెలిపారు. వచ్చిన 5 నెలల్లోనే తాము పోలవరం కోసం చేసిన దానిలో 5 శాతమైనా జగన్ చేశారా అని ప్రశ్నించారు. పోలవరం ముంపు గ్రామాలు వరద ముంపునకు గురైనప్పుడు నిర్వాసితుల బాధలు సీఎం చంద్రబాబు కళ్లారా చూశారని గుర్తు చేశారు. పోలవరం నిర్వాసితులకు అండగా ఉండాలని సీఎం చెప్పారని అన్నారు. బాధితులకు ఎప్పుడూ చంద్రబాబు అండగా ఉంటారని, ప్రతి పనిలో మానవీయ కోణం ఉండాలని సీఎం అంటారని తెలిపారు.

పట్టిసీమ వల్ల చాలా మార్పులు వచ్చాయి: పోలవరం అనేది ఒక జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టు కాదని, రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఇదో గొప్ప వరమని చెప్పారు. రాయలసీమ భూభాగంలో పట్టిసీమ తర్వాత గణనీయమైన మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. రైతు కష్టాలు తీరుస్తూ ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నిధులు జమ చేస్తున్నామన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో చేసినట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాము మూసేయలేదని ఎద్దేవా చేశారు. పట్టిసీమ వల్ల రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతోందని తెలిపారు.

ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతుల జీవితాల్లో వెలుగులు చూస్తున్నామని పయ్యావుల తెలిపారు. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని అన్నారు. బనకచర్లకు నీరు వచ్చిందంటే రాయలసీమలోని ప్రతి ఎకరానికీ నీరు అందుతుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో పోలవరం పనులు ఆపిందెవరో జగన్ చెప్పాలని ప్రశ్నించారు.రైతులకు అండగా నిలబడాలని చంద్రబాబు రోజూ అంటారని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు తాము పని చేస్తున్నామని అన్నారు. పోలవరం నిర్వాసితులను వైఎస్సార్సీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, వారికి గతంలోనూ, ఇప్పుడూ తామే నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. తాము ఇచ్చిన హామీలు తమకు తెలుసని, మీరు చెప్పనక్కర్లేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసి వెళ్లిపోయారని ధ్వజమెత్తారు. తాము వచ్చాక 74 కేంద్ర పథకాలు మళ్లీ అమలు చేస్తున్నామని, ఏ రాష్ట్రానికీ లేని అప్పు మన రాష్ట్రానికి ఉందంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వమే కారణమని అన్నారు.

రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందనే భావన జగన్‌కు అనవసరమని దుయ్యబట్టారు. అనర్హులు పేరిట ఫింఛన్ల తొలిగింపు అని జరుగుతున్న ప్రచారం జగన్ శ్రేణులు సృష్టించిందేనని మండిపడ్డారు. మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు అంటూ అప్పట్లో మాయమాటలు చెప్పారని, ప్రస్తుతం జమిలి ఎన్నికల పేరుతో ప్రజలను జగన్ గందరగోళానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో రోడ్ల గురించి ఏమైనా పట్టించుకున్నారా అని పయ్యావుల ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు కూడా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, జగన్ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన తెలుసుకోవాలని హితవు పలికారు. ప్యాలెస్‌లు కట్టుకోవడం జగన్ అలవాటని, ప్రాజెక్టులు కట్టడం తమ అలవాటని అన్నారు.

## వైకుంఠ ఏకాదశికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

2025 జనవరి 10 నుండి 19వ తేదీ వరకు భక్తులు శ్రీవారి దర్శించుకునేందుకు వీలుగా టిటిడి అధికారులు, మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి శనివారం రామచంద్ర పుష్కరిణి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ మీడియాతో మాట్లాడుతూ, భక్తులు సంయమనం పాటించి శ్రీవారిని దర్శించుకోవాలని సూచించారు. 10 రోజుల పాటు భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తారన్నారు.

తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు.జనవరి 13 నుండి 19వ తేదీ వరకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో మాత్రమే టోకెన్లు జారీ చేసేందుకు వీలుగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. తిరుపతిలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, బారికేడ్లు, షెడ్లు, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో ఎం.గౌతమి, సివిఎస్వో శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ ఎన్ మౌర్య, టిటిడి సీఈ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు

ప్రజాభూమి



## రెండో రోజుకు వాలంటీర్ల దీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద చేస్తున్న దీక్షలు రెండో రోజు శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి ప్రారంభించి మాట్లాడారు. క్రమశిక్షణతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోరుతూ అంగన్వాడీల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. వాలంటీర్ల భుజంపై తుపాకీ పెట్టి జగన్ మోహన్ రెడ్డిని టార్గెట్ చేసే ఎత్తుగడను తెలుగుదేశం నాయకులు మానుకోని, ఎన్నికల ముందు చెప్పినట్లుగా 10 వేలు వేతనం, వాలంటీర్లందరిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. జనవరి 27వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సుకు అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో వాలంటీర్లు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పండగ రోజుల్లో కూడా వాలంటీర్లను పస్తులతో గడిపేలా చేసిన చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మాలకా రమణ, వాలంటీర్ల సంఘం జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు ప్రకాష్, వరుణ్ కుమార్, సతీష్, వరలక్ష్మి, కె.దుర్గా పాల్గొన్నారు.

### ధనుర్మాసం సందర్భంగా గణపతి పీఠంలో..

## ద్వారకాతిరుమలేశునికి ప్రత్యేకపూజలు

ప్రజా భూమి కాకినాడ



చీమల పుట్టలో స్వయంభువుగా వెలసిన వేంకటేశ్వర స్వామిని వెలికి తీసిన ద్వారకా తిరుమల భక్తుని పేరుమీద అద్భుత దివ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిందని భోగి గణపతి పీఠం తెలియ జేసింది. తల్లిబిడ్డ అనురాగమే భగవంతునికి భక్తునికి నడుమ వుండే ఆధ్యాత్మికమని పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్ల పూడి రమణ రాజు పేర్కొన్నారు. శనివారం ఉదయం సుప్రభాత వేళలో సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని భోగి గణపతి పీఠంలో శ్రీవారి 66వ జపయజ్ఞ పారాయణ జరిపించారు. ద్వారకా తిరుమలేశునికి తోమాల సేవతో తిరుప్పావై పాశురా లను శ్రీవారి సభ్యులు ఆలపించారు. పంచ అమృతాలతో అభిషే కించి తీర్థగోష్ఠి నిర్వహిం చారు. జనవరి 11న నవ దంపతులతో శ్రీవారి వ్రతయజ్ఞం జరుగుతుందని స్వయంభూ భోగి గణపతికి కవచ యజ్ఞ ధారణ జరిగిన సందర్భంగా 108 వారాలుగా తిరుమలే శుని పాదాల వద్ద ప్రత్యేక పూజలు జరుగుతున్నాయని నిర్వాహకులు వివరించారు.

## దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి...

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలనే డిమాండ్తో రేపు ఆదివారం విజయవాడలో జరగనున్న భారీ బహిరంగ సభకు హిందువులంతా హాజరై విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, హైందవ శంఖారావం కాకినాడ జిల్లా కన్వీనర్ రవిశంకర్ పట్నాయక్ పిలుపునిచ్చారు. సర్పవరం జంక్షన్ లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేవాలయాలు ప్రతి ఒక్కరిని పవిత్రం చేస్తాయని, ఆ భగవంతుడు అన్ని జీవుల పట్ల అనంతమైన ప్రేమను ,దయను కలిగి ఉంటాడనేది ప్రజల విశ్వాసం అని అన్నారు. ఆ దిశగా దేవాలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారని అన్నారు. కానీ హిందూ దేవాలయాలకు ప్రభుత్వ పెత్తనం ఎక్కువైందని అన్నారు. ఆలయాల పవిత్రతను కాపాడడం ప్రతి హిందువు కర్తవ్యం అని అన్నారు. ప్రతి ఒక్క హిందువు ఇది నా ధర్మం దీనిని కాపాడటం మనందరి బాధ్యత అనే భావంతో భారీ బహిరంగ సభకు హాజరుకావాలని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా, అడబాల రత్న ప్రసాద్ ,దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పేర్రాజు దినవాహి (2001 బ్యాచ్) జ్ఞాపకార్థం ఆంకాలజీ ఐసియు ప్రారంభం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



డాక్టర్ పేర్రాజు దినవాహి (2001 బ్యాచ్) జ్ఞాపకార్థం కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, క్యాన్సర్ బ్లాక్లో అంకాలజీ ఐసీయూ ప్రారంభించబడింది. ఈ అత్యాధునిక ఐసీయూ చుట్టుపక్కల ప్రాంతంలోని రోగులకు అధునాతన ఆంకాలజీ ఐసీయూ సర్వీసు సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ),జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి వివిధ విభాగాల వైద్య నిపుణులు పాల్గొన్నారు.అదనంగా, మెడిసిన్ బ్లాక్ లో డయాలసిస్ యూనిట్లో ఆర్వో ప్లాంట్ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఎంఈ,రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డిఎస్విఎల్ నరసింహం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గవర్నమెంటు హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు వారి అంకితభావం మరియు సహకారం అందించినందుకు రామ్ కోసా మరియు 2001 బ్యాచ్ రంగారాయన్లకు (థండర్స్) కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రిలో వైద్య సంరక్షణ మరియు సహాయ సేవలను మెరుగుపరిచే ప్రయత్నాలను కొనసాగించాలని సూచించారు.

## జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా 475 జూనియర్ కాలేజీ లలో 115 కోట్లు ఎన్డీయే కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ భోజన పథకానికి నిధులు కేటాయించి %+.ా% కూడ జారీ చేయటం జరిగింది. దారిద్ర్య రేఖకు దిగువనున్న. పేదరికం లో ఉన్న విద్యార్దులు ఆర్ధిక పర మైన ఇబ్బందులు కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఆలోచనతో ఉచితంగా మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయటం జరిగింది. ఈనేపథ్యంలో శనివారం ఉదయం 11:30 గం " లకు వి ఆర్ పురం మండలం జూనియర్ కాలేజీ లో డొక్కా సీతమ్మ భోజన పథకంనీ కళాశాల ప్రిన్సిపాల్ ఆద్వర్యంలో మండల ఎన్డీఏ కూటమి నాయకుల చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ములకల సాయి కృష్ణ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్న రావు, జడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వరరెడ్డి , మాజి జడ్పీటీసీ ముత్యాల రామారావు, మండల మహిళ అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, జనసేన మండల ప్రధాన కార్యదర్శి బాగుల అంజన్ రావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, అరకు పార్లమెంట్ రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ కార్యదర్శి పాయం రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, ఎన్డీఏ కూటమి మండల అనుబంధ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రారంభించిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

**మానవతా ట్రస్టు ఆధ్వర్యంలో 500 స్టీల్ గ్లాసులు, 500 భోజనం ప్లేట్లు ఉచితంగా వితరణ**

**పాల్గొన్న ఎమ్మెల్యే లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించడం జరిగిందనీ, ఇందుకు విద్యార్థులు , వారి తల్లిదండ్రులు తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరులు శాఖ మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలుపుకుంటు న్నామని శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదిరెడ్డి శ్రీనివాస్ లు పేర్కొన్నారు.
శనివారం స్థానిక జూనియర్ కళాశాల లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, గోదావరి కి బ్యారేజ్ కట్టని సమయంలో వరదలు కారణంగా కరువు కాటకాలు వొచ్చేవి, ఆకలితో అలమటించే వారికీ అన్నం పెట్టిన గొప్ప మహోన్నత వ్యక్తి డొక్కా సీతమ్మ గారు, అటువంటి మహోన్నత వ్యక్తి పేరు మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టడం ఎంతో సముచితం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీటు రావడం చాలా కష్టం, ఇక్కడ ఎంతో ప్రతిభ కలిగిన లెక్చరర్స్ ఉన్నారు, ఇక్కడ ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, వొచ్చే నీట్ పరీక్ష ఫలితాల్లో 20 మంది కనీసం ఎంపిక కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు కోసం మధ్యాహ్న భోజన పథకం కింద 100 శాతం నమోదు కావాలని కోరారు. ఈ కళాశాలకు చెందిన పనులు పూర్తి చెయ్యడం జరుగుతుందని, మాటల్లో కంటే చేతల్లో చూపించడం ముఖ్యం అన్నారు. ఆదిశలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని శాసనసభ్యుల పేర్కొన్నారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, మీ భవిష్యత్తుని చక్కగా తీర్చిదిద్దుకోవడం మీ చేతుల్లో ఉందని, అందుకే మీకు మీరే హీరోలు, హీరోయిన్స్ అనడం జరిగిందన్నారు. తల్లితండ్రుల మీద ఒత్తిడి లేకుండా చూడాలని ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ఇస్కాన్ సంస్థ ద్వారా నాణ్యమైన, రుచికరమైన భోజనం అందజేయడం జరుగుతుంద న్నారు. డొక్కా సీతమ్మ గారు ఆకలితో ఉన్న వారికి లేదనకుండా అన్నం వండి తినిపించే వారిని, అటువంటి వారిని మరచిపోకూడదు అని ఆ పేరు పెట్టడం జరిగిందనీ తెలిపారు. గత ప్రభుత్వం కోడి గుడ్లు సరఫరా చేసిన వారికీ బకాయి పెట్టిన రూ.200 కోట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించడం జరిగింది. అదే విధంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఒకరికింద ఉద్యోగం చెయ్యడం కాదు 4మరో పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయి కి చేరుకోవాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. మానవతా ట్రస్టు ఆధ్వర్యంలో 500 స్టీల్ ప్లేట్స్, 500 స్టీల్ గ్లాసులు వితరణ అందించడం అభినందనీయం అని ప్రిన్సిపల్ ఎన్ ఎస్ వి ఎల్ నరసింహం పేర్కొన్నారు. జూనియర్ కళాశాల ప్రగతి నివేదిక అందచేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ వి ఎల్ నరసింహం , బాలికల పాఠశాల ప్రధానో పాధ్యాయులు బీవీ శారద దేవి, స్థానిక నాయకులు మజ్జి రాంబాబు, బుడ్డిగ రవి , మానవతా ట్రస్టు ఛైర్మన్ ప్రసాద రెడ్డి, సభ్యులు సిపి మెహర్ మధు, బి. మురళీ, కళాశాల లెక్చరర్లు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుల మృతికి మార్గాని భరత్ సంతాపం...

### ధైర్యంగా ఉండాలని కుటుంబాలకు ఓదార్పు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం లోని 10 వార్డు వైసిపి ఇంచార్జ్ ఆరే చిన్ని మేనల్లుడు నవీన్ చంద్ర తో పాటు మరో మెన్నంలుడు సంతోష్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్ర సంతాపం తెలిపారు. శనివారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. బుధవారం సాయంత్రం బైక్ పై తుని వెళ్లి, తిరిగి వస్తుంటే అర్ధరాత్రి వేళ మురారి గ్రంథాలయం దగ్గర బైక్ అదుపు పట్టి డివైడర్ ని ఢీకొనడంతో నవీన చంద్ర అక్కడేఇక్కడే మరణించగా, సంతోష్ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతుండగా, సంతోష్ ఇంటర్ పూర్తిచేసాడు. ఈ ఇద్దరు మరణ వార్త తెల్సుకున్న మాజీ ఎంపీ భరత్ శనివారం ఉదయం వారి ఇళ్లకు వెళ్లి దుఃఖ సాగరంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. చేతికి అందివచ్చిన పిల్లలు ఈవిధంగా ప్రాణాలు కోల్పోతే ఏ కుటుంబానికైనా తీరని లోటేనని భరత్ పేర్కొంటూ, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అండదండగా ఉంటామని భరోసా ఇస్తూ, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### కాన్సర్ కి గురైన కార్యకర్తకుతదుపరి వైద్యానికి సిఫార్సు

కాగా స్థానిక 9వ వార్డు వైసిపి కార్యకర్త పైడా వాసు కాన్సర్ బారినపడి ఆపరేషన్ అయింది. తదుపరి ట్రీట్ మెంట్ కోసం యశోదా హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి, తగిన వైద్యం అందించాలని సిఫార్సు చేసారు. రేడియేషన్ తదితర ట్రీట్ మెంట్ కోసం అవసరమైన వైద్యం అందిస్తామని యశోద హాస్పిటల్ వైద్యులు బదులిచ్చారు.

## రైతులు రెవిన్యూ సదస్సులు వినియోగించుకోండి!

### డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్

ప్రజాభూమి కాజులూరు.



రైతుల భూ సమస్యల పరిష్కార వేదికగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సు లు వినియోగించుకోవాలని కాజులూరు డిప్యూటీ తాసిల్దార్ ముమ్మిడి శ్రీనివాస్ పేర్కొన్నారు.కాజులూరు మండలం చేదువాడ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 4 దరఖాస్తులు వచ్చినట్లుగా శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులను గ్రామసభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ముందుగా ముందుగా డిప్యూటీ తాసిల్దారు ముమ్మిడి శ్రీనివాస్ ,రెవెన్యూ సిబ్బంది, సూరిబాబు ,గ్రామంలో పలుచోట్ల పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మ్యుటేషన్స్, ఎక్స్టెన్సు వేరియేషన్స్, సబ్ డివిజన్లు తదితర అంశాలపై మొత్తం -4 దరఖాస్తులు వచ్చినట్లు శ్రీనివాస్ తెలియజేశారు . ఈరెవెన్యూ సదస్సులో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, విఆర్వోలు పలువురు విలేజ్ సర్వేర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రీబాయి పులే జయంతి వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను మినీ గురుకులం రేకపల్లి వి ఆర్ పురం నందు యుటిఎఫ్ మండల సహ అధ్యక్షురాలు ఎం విజయ ఆధ్వర్యంలో, యుటిఎఫ్ మండల మహిళా సబ్ కమిటీ కన్వీనర్ టి విజయ్ కుమారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎం విజయ గారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న మహిళా ఉపాధ్యాయులందరూ శ్రీ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు బాలికల విద్యను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారం శారద, తుర్రం మీనా, కట్టం పోచమ్మ, సోడి రమ్య, వరలక్ష్మి, మినీ గురుకులం పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలోడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఇప్పటివరకు పదో తరగతి వరకు నిర్వహించే వారిని ఈరోజు నుండి జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా ఈ భోజన పథకం వర్తిస్తుందని దీనికి ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానగుణం గల వ్యక్తుల పేర్లు ఏదైనా మంచి పథకాలకు పేర్లు పెట్టినట్లయితే వారిలోని మంచితనం మీరందరూ కూడా గ్రహించి రేపు పెద్దయిన తర్వాత మీరు కూడా దయ, కరుణ గుణాలతో పదిమందికి సహాయం చేస్తారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని డొక్కా సీతమ్మ బ్రిటిష్ పాలకుల కాలంలో రాజోలు గన్నవరం గోదావరి తీర ప్రాంతంలో పడవలపై ప్రయాణించే వారికి భోజనం వసతి కల్పించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అటువంటి డొక్కా సీతమ్మ పేరు ఇప్పటినుండి మధ్యాహ్న భోజన పథకం కి నామకరణం చేయడం జరిగిందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆయన పేరులు తప్ప ఎవరి పేర్లు పథకాలకు పెట్టడం చేతకాలేదని ఆయన ఎద్దేవా చేశారు. జూనియర్ కళాశాల లోపల సిమెంట్ రోడ్డు వేయించడానికి నిధులు కేటాయిస్తున్నానని మీరు కోరినట్టుగా కళాశాల ప్రాంగణంలో ఆడిటోరియం ఎంపీపీ అత్తులూరి నాగబాబు వారి తండ్రి పేరిట నిర్మిస్తానని హామీ ఇచ్చారని ఆడిటోరియం కూడా తొందరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, హై స్కూల్ హెడ్ మాస్టర్ ఏవీఎస్ రంగారావు, ప్రిన్సిపాల్ వి శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ రాంబాబు, అధ్యాపకులు ఎం వి ఎస్ సుబ్బలక్ష్మి, పి వి ఎస్ ప్రసాదరావు, ఎస్ సింహాచలం జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ ఉదయ శ్రీనివాసులు కలిసిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ ని కాకినాడలో ఎంపీ స్వగృహంలో ఈరోజు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా ఉదయ్ శ్రీనివాస్ గారు తుమ్మలపల్లి రమేష్ గారిని సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమరిసే రామకృష్ణ,మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్, కాయల మణికంఠ, పాలెం బాబీ, గంధం శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన డా. మనేంద్రరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్ర రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు తెలిపిన సమాచారం ప్రకారం ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల స్టేట్ అసోసియేషన్ కి విజయవాడలో జరిగిన ఎన్నికలలో బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.మనేంద్ర రావు సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ని కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి, తద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు డా. ఎస్. అక్కులన్న, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రధానం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక విద్యా రోహిణి పాఠశాలలో జోన్ -2 పాఠశాల స్థాయి వ్యాసరచన శనివారం బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ కె. రామకృష్ణ మాట్లాడుతూ వ్యాసరచన పోటీలలో విద్యార్థులు పాల్గొనడం వలన భావవ్యక్తీకరణకు అవకాశం ఉంటుందన్నారు. వ్యాసరచన అంశాలపై విషయ సేకరణ కోసం చేసే కృషి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పోటీలలో విజేతలను పలువురు అభినందించారు. విజేతలకు సత్యసాయి సేవా సంస్థల జోనల్ ప్రెసిడెంట్ గడా నాగ వెంకట సత్యనారాయణ వరప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బి. విజయలక్ష్మి, డి.సత్యవతి, పాఠశాల విద్యార్థులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం





ప్రజా భూమి, జీలుగుమిల్లి

రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.జీలుగుమిల్లి జూనియర్ కళాశాల నందు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ గారి చేసిన సేవలను స్మరిస్తూ, ఇటువంటి గొప్ప మహానీయురాలి పేరు మీద మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన తెలియజేశారు.ఇటువంటి గొప్ప ఆలోచనలను ప్రతిపాదన చేసినటువంటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఈ పథకం అమలు చేసిన చేసినటువంటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసు కున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం ఆయన చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల యాజమాన్యం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ , బిజెపి మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ ,టీడీపీ నాయకులు యాంద్రా రాజేంద్ర , గద్దె సుబ్రహ్మణ్యం మరియు కూటమి నాయకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం ఎంతో అవసరం.

## జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పౌష్టికాహారం కూడా ఎంతో అవసరమని జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ అన్నారు. డొక్కా సీతమ్మ పేరుమీద మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తామని ఎన్నికల ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి శనివారం శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హై స్కూల్ ప్లస్ లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి ఆలోచనలు అవసరమని అన్నారు. మంచి ఆలోచనలకు పౌష్టికాహారం దోహదపడుతుందన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పౌష్టికాహారం అందే విధంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ క్రమంలో రైతులకుగత ప్రభుత్వం చెల్లించవలసిన ధాన్యం బకాయిలు చెల్లించామని, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణం, పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయింపు, స్థానిక సంస్థల బలోపేతానికి నిధులు కేటాయింపుతో అన్ని విధాల అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీకి గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేకపోయినప్పటికీ తాజాగా కూటమి ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని, ఒక్కొక్క నిర్వాసితుని ఖాతాకు రూ.6,80,000 జమవుతు న్నట్లు చెప్పారు. సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, మండల ప్రత్యేక అధికారి లత, తహసిల్దార్ చలపతిరావు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కొండేపాటి రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి తెల్లం బాబురావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుసుమ, ప్రధానోపాధ్యాయురాలు ఇరప గంగాదేవి, పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఫ్లెక్సీని ఆవిష్కరించిన ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి.

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఏజెన్సీ ప్రాంతంలోని రెండవ భద్రాద్రి గా పేరుగాంచిన, శబరి గోదావరి జీవ నదుల సంగమ తీరంలో మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద గల పురాతన దేవాలయంలో వేలాసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం నందు ది 10.01.2025 వ తేది న ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా, శనివారం రంపచోడవరం నియోజక ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్ దంపతులు రంపచోడవరం లో ఉత్సవ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అదేవిధంగా చింతూరు ఐటిడిఏ ప్రోజెక్టు ఆఫీసర్ మరియు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఉత్సవ ఫ్లెక్స్ ను చింతూరు ఐటిడిఏ లో ఆవిష్కరించారు. ఆయనకు దేవీపట్నం మండలం, గొందూరు గ్రామం లో గల శ్రీ గండి పోశమ్మ అమ్మవారి 2025 సంవత్సర క్యాలండర్ ను అందజేయడం జరిగింది..వీఆర్ పురం మండలం తహసీల్దార్ సరస్వతి, మండల టిడిపి అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జడ్పీటీసీ నాళ్ళ రంగారెడ్డి, ముత్యాల రామారావు తదితర స్థానిక నాయకులు ఉత్సవ ఫ్లెక్స్ ను వీఆర్ పురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1 ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. లక్ష్మీ కుమార్, అసిస్టెంట్ మండల ఎండోమెంట్స్ ఆఫీసర్ జె. సాయిబాబు, సిబ్బంది ఎస్. వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండలాల్లో పీసా ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం.ఐటిడిఎ ఇన్చార్జి పిఓ, జెసి పి. ధాత్రి రెడ్డి

ప్రజాభూమి,బుట్టాయగూడెం



పశ్చిమ ఏజెన్సీ మండలాల్లో పిసా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు ఐటిడిఎ ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారిణి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి తెలిపారు. స్థానిక పత్రికలకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోటరామచంద్రపురం, సమీకృత గిరిజనా భివృద్ధి సంస్థ పరిధిలోని బుట్టాయిగూడెం, జీలుగుమిల్లీ, పోలవరం, కుకునూరు, వేలేరుపాడు షెడ్యూల్ మండలా లలోని 175 పిసా గ్రామములు, వాటికి అనుసంధానముగా ఉన్న గ్రామాల్లోని పీసా గ్రామ సభల నిమిత్తం ఉపాధ్యక్షుడు, కార్యదర్శి , ఎన్నికలు ఈనెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించబడునని జెసి ధాత్రిరెడ్డి తెలిపారు. ఈ పీసా ఎన్నికలు నిర్వహణపై 5 షెడ్యూల్ మండలాల తహశీల్దార్లుకు, మండల ప్రజా పరిషత్ అధికారులకు, మండల స్పెషల్ ఆఫీసర్లకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెల 3వ తేదీన సంబంధిత అధికారులకు, ఆయా మండలములలో ఎన్నికలు నిర్వహించడానికి నియమింపబడిన ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. షెడ్యూల్ మండలాలలో ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణకు బుట్టాయిగూడెం మండలంలో 20 మంది సిబ్బందిని, జీలుగుమిల్లిలో10 మంది, పోలవరంలో 9 మంది, కుకునూరులో 8 మంది, వేలేరుపాడులో10 మందిని నియమించినట్లు చెప్పారు. ఈ పీసా ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆయా గ్రామాలలో టాం టాం వేయడంతోపాటు, కర పత్రములు కూడా పంచినట్లు తెలిపారు. సంబంధిత మండల ప్రజా పరిషత్ అధికారిని ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరిస్తూ, ప్రకాళికాబద్ధమైన పనులు నిర్వర్తించవలసిందిగా జె సి ధాత్రిరెడ్డి ఆదేశించారు.

# రాష్ట్రంలో సృజనాత్మకమైన విద్య విధానాలకుకూటమి ప్రభుత్వం శ్రీకారం.

## ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి బుట్టాయగూడెం.(పోలవరం)



. రాష్ట్రంలో సృజనాత్మకమైన విద్యా విధానాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పోలవరం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని శనివారం బొరగం శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పుటివరకు ఒకటో తరగతి నుండి 10 వ తరగతి వరకు ఉండే మధ్యాహ్న భోజనం పథకం ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధన్య వాదాలు తెలిపారు. పన్నెండేళ్ల తర్వాత తొలిసారిగా విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ, వచ్చే ఏడాది నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జాతీయ విద్యావిధానం -2020కి అనుగుణంగా రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలో నూతన పాఠ్య ప్రణాళిక అమలుకు రాష్ట్రస్థాయి సబ్జెక్ట్ కమిటీ కసరత్తు చేస్తోందని తెలిపారు. సైన్స్ సబ్జెక్టులకు ఎన్‌సిఇఆర్‌టి, పోటీ పరీక్షల సిలబస్‌తో సర్దుబాటు చేస్తూ ఇంటర్ 2వ సంవత్సరం సిలబస్ కూడా తగ్గించేలా నూతన పాఠ్యాంశాలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అసెస్‌మెంట్ ప్రక్రియను మరింత సామర్థ్య ఆధారితంగా మార్చడానికి వీలుగా ఎం సి క్యూ లు, చిన్న ప్రశ్నలపై ఎక్కువ దృష్టి ఉంటుందని అన్నారు . వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్, నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేస్తారని చెప్పారు. ఒకేషనల్ విద్యార్థులకు డ్యూయల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ అమలుకు చర్యలు చేపట్టారని వివరించారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేష నల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సహకారంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి బోర్డు సర్టిఫికేషన్‌తో పాటు ఎన్ ఎస్ యు ఎఫ్ సర్టిఫికేషన్ కోసం ప్రమాణాలను రూపొందిం చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడే పుష్ప, కొణతాల ప్రసాదు, తెలగంశెట్టి రాము, నునకాని రాంబాబు, పోతుల శ్రీను, పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షుడు కెవి.రమణ.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడిల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కెవి.రమణ డిమాండ్ చేశారు.మండలంలోని దొర మామిడిలో శనివారం ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు అను బంధం సమావేశం నిర్వహించారు. కొమరం మారమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కెవి. రమణ మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని వైయస్సార్ పార్టీ ప్రభుత్వ అధికారంలో ఉండగా నలబై రెండు రోజులు సుదీర్ఘ సమ్మె నిర్వహించారని, ప్రభుత్వం దిగివచ్చి 2024 జులై నుండి వేతనాలు పెంచుతామని మిగిలిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం రాతపూర్వకంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ సందర్భంగా అప్పుడు ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలియజేస్తూ వారు చేస్తున్న డిమాండ్ లు న్యాయమైన వని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆ సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఆరు నెలలు పైగా అవుతున్న ఇంతవరకు ఆ హామీలు నెరవేర్చలేదని రమణ విమర్శించారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచడంతో పాటు గ్రాడ్యుటి సెలవులు, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగ న్వాడీలుగా గుర్తించడం, ప్రతి సెంటర్కు పౌష్టికాహార సరుకులు, బియ్యం నేరుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం, సీనియార్టీ ప్రకారం వేతనాలు పెంచడం, సూపర్వైజర్ పోస్టులను ఇవ్వడం, తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారని కానీ ఇంతవరకు పరిష్కరించలేదని, వెంటనే వాటిని పరిష్కరించాలని రమణ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆకాష్ గురుగుంట్ల పద్మ లలిత వి. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తాం:రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి వేలేరుపాడు.



పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమరవరం అశోక్ తెలిపారు. వేలేరుపాడు మండలంలోని రుద్రంకోట, రేపాకగొమ్ము గ్రామాలకు చెందిన నిర్వహితులు శనివారం ఏలూరులో మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసి, తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన నిర్వాసితులు పోలవరం నిర్వాసితులకు ఈనెల మూడవ తేదీన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, గృహ నష్టపరిహారాలు మంజూరు చేయటంపై కృతజ్ఞతలు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం గృహ నష్టపరిహారాలను కుదించి, భారీగా తగ్గించిందని, వాటిని పునః పరిశీలించి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరినట్లు చెప్పారు. ఇదేవిధంగా తరలించేనాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ప్యాకేజీలు వర్తింపజేయాలని కోరడం జరిగిందని, సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తప్పక న్యాయం చేయగలరని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్కే తహర్ హుస్సేన్, బుల్లిన వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీకాంత్, కోటారి సత్యనారాయణ, కొమ్మన వెంకటేశ్వరరావు, కరుటూరు రాధాకృష్ణ కురుమల సుధాకర్, అమరవరపు వెంకన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మీ వంతు చేయూత ఇవ్వండి....లివర్ వ్యాధి బాధితుల కోసం గ్రామస్తుల వేడుకోలు.

ప్రజాభూమి, వేలేరుపాడు.



మా వంతు సాయం మేము చేసాము.... మానవత్వంతో మీ వంతు చేయూతను కూడా ఇవ్వండి... అంటూఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు. పూచిరాల కాలనీకి చెందిన నివాసితులు తెలిపిన వివరాల ప్రకారం వేలేరుపాడు పూచిరాల కాలనీకి చెందిన పిసడి గంగరాజు అనే వ్యక్తి లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అతడు ఎన్ని పరీక్షించెను వైద్యులు వైద్యానికి రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుంది అని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగరాజు అంత ఖర్చుతో కూడిన వైద్యం చేయించుకోలేక తిరిగి స్వగ్రామానికి చేరుకున్నాడు. సమాచారం తెలుసుకున్న పాత పూచిరాల గ్రామస్తులు, గంగరాజు మిత్రులు కలిసి 6000 రూపాయలు పోగు చేశారు. అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయుల సంఘం తమ వంతు సాయంగా 9వేల రూపాయలను అందించారు. మొత్తం 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం గంగరాజు కుటుంబానికి అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగరాజు వైద్యానికి దాతలు సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్ల మోహన్ దొర, సోడే రమేష్,, కందికట్ల లక్ష్మీనారాయణ, బంధం సాంబ, సోడే శంకర్, రాము పండు అనిల్, తమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులకు దక్కిన గౌరవం

ప్రజాభూమి,కామవరపుకోట




చింతలపూడి న్యాయస్థానముల పరిధిలో ఏర్పాటు చేయబడిన పారా లీగల్ వాలంటీర్ లుగా సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ కు చెందిన ముగ్గురు ఎంపిక కావటం గర్వంగా ఉందని ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ వీరమల్ల మధుసూదన్ రావు పేర్కొన్నారు. పారా లీగల్ వాలంటీర్లుగా కామవరపుకోట మండలంలో ప్రజలకు న్యాయస్థానములకు మధ్య వారిదిగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. రానున్న రోజులలో ప్రజలకు న్యాయస్థానముల యొక్క ఆవశ్యకత, చట్టాల యొక్క పరిధి, ప్రభుత్వ నుంచి ప్రజలకు వచ్చే సదుపాయాలు, పథకాల పై అవగాహన, మహిళలకు చిన్నారులకు భద్రత, ఆసుపత్రి, పాఠశాల, హాస్టల్ లో ఉండవలసిన సదుపాయాల గురించి అవగాహన మరియు న్యాయపరమైన సలహాలు అందజేయటానికి కార్యక్రమాలు రూపొందిస్తామని మధు పేర్కొన్నారు. కామవరపుకోట మండలంతో పాటు, చింతలపూడి, లింగపాలెం, టీ నర్సాపురం మండలాల పారా లీగల్ వాలంటీర్లతో సమన్వయంగా ముందుకు సాగుతామని మధు తెలిపారు. సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు సత్యనారాయణ, వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు వీరమల్ల మధుసూదన్ రావు, నిజాపరపు దుర్గాప్రసాద్ లను పారాలీగల్ వాలంటీర్లుగా నియమించిన చింతలపూడి జడ్జ్ మరియు పారా లీగల్ వాలంటీర్ చైర్మన్ మధుబాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాభూమి
కాకినాడ

## చేనేత వస్త్రాలు ఆరోగ్యకరం:కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి
కాకినాడ



చేనేత వస్త్రాలు ఆదరించాలని వాటి వినియోగం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. శనివారం కాకినాడలోని ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం 2025ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ వివిధ రకాల చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్ర ఒకటన్నారు. చేనేత పరిశ్రమపై సుమారు 1లక్షా 77 వేల 447 మంది చేనేత కార్మికులు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేనేత కార్మికులు చేనేత పరిశ్రమల సంక్షేమం కోసం వివిధ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం పరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేనేత, జౌళి శాఖ పరిశ్రమకు అనుసంధానించబడిన వివిధ సంస్థలతో కలిసి పనిచేస్తుందని వారికి నిరంతరం ఉపాధి కల్పించడానికి, వాటి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి, ప్రచారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ కాకినాడ ప్రజలు ఈ చేనేతలను ఒకే చోట పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా చేనేత హస్తకళల కార్మికులను ఆదుకోవాలని కోరారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 85 స్టాళ్లను వీక్షించాలని కోరారు. ఈ ప్రదర్శన 11వ తేదీ వరకు ఉంటుందని పద్మశ్రీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్, చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కే కన్నబాబు, డిహెచ్టిఓ కె పెద్దిరాజు, ఆర్డిడి బి ధనుంజయ్, ఏడి సాయిబాబా వివిధ జిల్లాలకు చెందిన ఏడీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మోకాలడ్డితే పతనం తప్పదు

### వైకాపా కౌన్సిలర్లకు ఇనుగంటి స్ట్రాంగ్ వార్నింగ్

ప్రజా భూమి తుని



ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోని వైకాపా నేతలు అహం మరిచి అభివృద్ధికి సహకరించాలని లేదంటే ప్రజాగ్రహానికి వైకాపా కౌన్సిలర్లు గురికాక తప్పదని తుని మున్సిపల్ మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ హెచ్చరించారు.మెజార్టీ ఉందని విర్రవీగి అభివృద్ధికి మోకాలడ్డితే సీన్ రివర్స్ అవుతుందన్న ఇనుగంటి అభివృద్ధి అజెండాను వ్యతిరేకిస్తే వైకాపా నేతలు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకోక తప్పదన్నారు. ప్రజా అవసరాలను గుర్తించిన ప్రజాబాంధవి యనమల దివ్య తుని అధికారంతో అభివృద్ధి ప్రతిపాదనలు పంపితే కౌన్సిలర్ తిరస్కరించడమేంటని ఇనుగంటి ప్రశ్నించారు. ప్రోటోకాల్ ను గౌరవించడం కూటమి లక్ష్యమని అందుకనే అభివృద్ధి ప్రతిపాదనలను కౌన్సిల్ ఆమోదానికి పంపించారని ఇనుగంటి పేర్కొన్నారు.ఇదే విధానం కొనసాగిస్తే కలెక్టర్ ద్వారా ఆమోదం తెచ్చుకుంటామేగాని అభివృద్ధి పనులు ఆపేదీ లేదని కుండబద్దలు కొట్టారు.వైకాపా సభ్యుల తాటాకు చప్పుళ్ళకు వెనుకాడబోమని ఆయన స్పష్టం చేసారు

## పుత్ర వినియోగంలో ఉన్న త్రిమూర్తి స్వామిని పరామర్శించిన రూరల్ సీఐ

ప్రజా భూమి తుని



పుత్ర వినియోగంలో ఉన్న సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తి స్వామిని పట్టణ ప్రముఖులు, పరామర్శిస్తారు న్నారు.ఇందులో భాగంగా తుని రూరల్ సీఐ చెన్నకేశవ రావు, టౌన్ సీఐ గీతా రామకృష్ణ,రూరల్ ఎస్సై కృష్ణమాచారి,వై.ఛానల్ సీఈవో పసగడుగుల రాంబాబు ప్రభృతులు త్రిమూర్తి స్వామిని పరామర్శించి,హేమశంశర్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.జేసీఐ క్లబ్ ద్వారా ప్రజా హిత కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించిన హేమశంకర్ మృతి తీరని లోటని పేర్కొన్నారు

## జై గణేష్ ఆలయాన్ని దర్శించిన సినీ దర్శకుడు చంద్ర మహేష్

ప్రజాభూమి ప్రతినిధి
పిఠాపురం.



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో వరుస సినిమా షూటింగ్స్ నిర్విరామంగా జరుగుతున్నాయి.గత నెల చేబ్రోలు గ్రామంలోని రామాలయంలో ఘనంగా పిఠాపురంలో అలా మొదలైంది చిత్రం షూటింగ్ ప్రారంభమైంది.అప్పటి నుండి నియోజకవర్గంలో పలు చోట్ల షూటింగ్ చేసున్నారు.చిత్ర సిబ్బంది ఇదే తరుణంలో చిత్ర దర్శకుడు చంద్ర మహేష్ పిఠాపురం పట్టణంలోని పలు ఆలయాలను దర్శించారు.అదే విధంగా శనివారం పిఠాపురం పట్టణంలో కోటగుమ్మం సెంటర్లో వున్న జై గణేష్ స్వామి ఆలయాన్ని సినీ దర్శకుడు చంద్ర మహేష్ దర్శించారు.ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ఆశీర్వచనం చేశారు.అనంతరం స్వామి వారి విశిష్టతను తెలిపి,స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు చంద్ర మహేష్ వెంట మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు, జనసేన నాయకుడు డా బి.ఎన్.రాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

### గొల్లప్రోలు కొండ కాలువ దిగువ పొలాలకు నీరు అందట్లేదు తెలుసుకుని

## స్పందించడం జనసేన నాయకులు కడారి తమ్మయ్య నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు గత కొద్దిరోజులుగా ఏలేరు కాలువకు సంబంధించి కొండ కాలవ దిగువ పొలాలకు నీరు రావడం లేదు అని వరి పంటకు వేసిన ఆకుమడిలు ఎండిపోతున్నాయి అని పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు కడారి తమ్మయ్య నాయుడును గొల్లప్రోలు రైతులు కలవడం జరిగింది.వెంటనే స్పందించి పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ మర్రేడ్డి శ్రీనివాస్ మరియు ఏలేరు కు సంబంధింత ఉన్నత అధికారులతో మాట్లాడి గొల్లప్రోలు దిగువ పొలాల రైతుల సమస్యని వివరంచి వెంటనే నీరు విడుదల చేసి కొండాకాలువ దిగువ రైతుల వరి నాట్లు కు నీరు అందించమని తెలిపారు.వెంటనే మర్రేడ్డి శ్రీనివాస్ మరియు ఉన్నత అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే రైతులకు నీరు అందేలా చేస్తాము అని చెప్పడం జరిగింది. దీనిపై స్పందించిన నాయకులకు అధికారులకు గొల్లప్రోలు రైతాంగం అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు మా మధ్యాహ్న భోజనం వంటి మహత్తర కార్యక్రమం ఎన్డీఏ కూటమి తీసుకున్న నిర్ణయం

**రుచి చూచి పోషక విలువలు గల నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందిస్తాం.**
**ఏలేశ్వరంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ప్రతిపాడు నియోజకవర్గముశాసన సభ్యురాలు వరపుల సత్యప్రభ ఏలేశ్వరం ప్రభుత్వ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకమును ఎన్ డి ఏ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనము వంటి మహత్తర కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అన్నారఅన్న క్యాంటీన్ ల పేరిట ఇప్పటికే పేదల కడుపు నింపుతున్న ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం మరోసారి మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందుతూ మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది అన్నారు.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకమును ఎన్డీఏ కూడా ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది.ఈ పథకం మాతృత్వంనకు మరో పేరు దాతృత్వమునకు నిలువెత్తు నిదర్శనమైన ఆంధ్ర అన్నపూర్ణ డొక్కా సీతయ్యమ్మ పేరు పెట్టడం నిజంగా అద్భుతం అన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా రుచికరమైన సుచికరమైన, పోషక విలువలు గల నాణ్యమైన ఆహారమును విద్యార్థులకు అందించడం జరుగుతుంది అన్నారు.విద్యార్థులకు ఆరు రకాల వంటకాలను వండి వడ్డిస్తారు అని ఉడికించిన గుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి వంటి బలవర్ధకమైన ఆహారం కూడా అందిస్తారు అని అన్నారు..మధ్యాహ్న భోజన పథకం ద్వారా కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది అని విద్యార్థుల్లో మానసిక వికాసం పెరిగి, ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉంది అన్నారు.మధ్యాహ్న పథకం ద్వారా కళాశాల విద్యను బలోపేతం చేయడం ద్వారా హాజరు ఉత్తీర్ణశాతం పెరిగే అవకాశం ఉంది.విద్యార్థులంతా సహపంక్తి భోజనం చేయడం ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం, సోదర భావం పెరుగుతాయి అన్నారు.ఈ పథకం నిర్వహించడానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ముందడుగు వేసింది అన్నారు.. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల యొక్క మనోభావాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులకి ఎమ్మెల్యే స్వయంగా వడ్డన చేసి, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జి వరుపులు తమ్మయ్యబాబు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుంది.

**కడియం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తాం.**
**రు. 1 కోటి 85 రూపాయలతో నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన చేసిన..మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.శనివారం కడియం మండలం కడియపులంక గ్రామం జాతీయ రహదారి కాల్వ గట్టు నుంచి ఏటి గట్టు వరకు రు. 1 కోటి 85 లక్షలతో నూతనంగా నిర్మించబోయే ఒక కిలోమీటరు నిడివి గల నూతన రహదారిని మంత్రి కందుల దుర్గేష్ స్థానిక శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరితో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సమర్థవంతమైన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పేద ప్రజల సంక్షేమన్ని కాంక్షిస్తూ పనిచేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆశీస్సులతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్క రోడ్డు నిర్మాణాన్ని చేపట్టకపోవడం వలన అనేక వాహనాలు ప్రయాణకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. తదుపరి నిధులు రాగానే పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణ అభివృద్ధిని చేపట్టడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి టూరిజం నుండి నిధులను కూడా అందించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నార రాజమండ్రి రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చి చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా, నేడు గ్రామీణ ప్రాంతాలు అభివృద్దే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ముందుకు వెళుతుందన్నారు. కడియం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కందులు దుర్గేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. రమేష్, పంచాయతీరాజ్.. డిఈ. ఏ. రవి, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, వై ఎస్ ఎంపిపి వెలుగుబంటి రఘురామ్, స్థానిక నాయకులు మార్గాని సత్యనారాయణ, గట్టి నరసయ్య, గట్టి సుబ్బారావు, పుల్లా రామారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు 127వ వారం అన్నపానీయ సదుపాయం ఏర్పాటు జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణెదల పవన్ కళ్యాణ్ పిలుపు,ప్రజాసేవ స్పూర్తితో,నాటి జిల్లా జనసేన అధ్యక్షులు నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రివర్యులు కందుల దుర్గేశ్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరిజిల్లా జనసేన కార్యదర్శి సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు %ద% జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము జ్యోతుల శ్రీనివాసు నేటికి ఏర్పాటు చేస్తున్నా డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులఅన్నపానీయసదుపాయమును కల్పించుచున్నారు. 127వ వారం శనివారంనాడు ఉచిత అన్నపానీయ సదుపాయంను రైతులకు,పశువుల బేరాల మధ్యవర్తులకు,వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 730 మందికి కల్పించారు.వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లంకిషోర్,కీర్తి చిన్నా,కోలా నాని,దేశలంక సురేష్,అన్నం బాబ్జి,చిన్నపిల్ల సూర్యనారాయణ, జ్యోతుల నాని,విప్పర్తి శ్రీను,నురుకర్తి చంద్రశేఖర్ తదితరులు యితర రైతులు ఆహరపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు. డొక్కాసీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు,పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకుభోజన వసతి కల్పిస్తున్న మాతృసంస్థ అయిన సాయిప్రియసేవాసమితికి127వ వారం కూడా స్వచ్ఛందంగా ఉచితంగా సేవలు అందిస్తూన్న వారిని సాయిప్రియసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణి ద్వారా అభినందించారు.

## విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం

**ఆదిశగా విద్యా కుసుమాలు సకల సదుపాయాలు కల్పిస్తుంది.**

ప్రజాభూమి తుని



కార్పోరేట్ సంస్థలకు తీసుకుపోని రీతిలో సర్కార్ బడులను తీర్చిదిద్దాలని సంకల్పించిన ప్రభుత్వం చక్కని విద్యా ప్రణాళికలు అమలు చేస్తుంది.ఈనేపథ్యంలో పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించడంతో పాటు రుచికరమైన పౌష్టికాహారం అందిస్తుంది.ఇవాళ్టి నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైంది.తుని మహిళా జూనియర్ కాలేజ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ దంతులూరి బాబు అధ్యక్షతన విద్యార్థినులకు మధ్యాహ్నం భోజనం పథకం లాంచింగ్ అట్టహాసంగా జరిగింది.ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ హాజరైయ్యారు.తొలుత సరస్వతి మాత విగ్రహానికి పూలమాలలు వేసారు.విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి రాజా అశోక్ బాబు, ఇనుగంటి సత్యనారాయణ విద్యార్థులకు భోజనాలు వడ్డించి మిడ్ దే మీల్స్ ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మోతుకూరి వెంకటేష్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, మల్ల గణేష్, కలిదిండి సత్యనారాయణరాజు, దంతులూరి శ్రీనివాసరాజు, కుక్కడపు బాలాజీ, బోనం చినబాబు, నారాయణా చార్యులు, మామిడి దాసు, అద్దేపల్లి బాలాజీ,సిద్ధాంతపు సత్తిబాబు, బోడపాటి అప్పారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

ప్రజాభూమి జగ్గంపేట



మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపధిహామీ పథకం లొ బాగం గా జగంపేట మండలం లొ 17 వ విడత సామాజిక తనిఖీ 23-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం 696 పనులకు గాను వేతనాల రూపంలో 80540749 రూపాయలు మెటీరియల్ రూపంలో 27306771 రూపాయలు మొత్తం 107825606 రూపాయలు ఖర్చు చేయడం అయినది దీనికిగాను సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం మండల పరిషత్ కార్యాలయంల నందు ఎమ్. పి. డి. ఓ ఏ.వి..ఎస్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. రేపటి నుంచి అనగా 05.01.2025 నుండి 16 గ్రామపంచాయితీల్లో సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమం లో స్టేట్ రిసోర్స్ పర్సన్ టి. నందిని గారు, ఈఓ. ఆర్. డి. భాస్కర్ గారు, ఏ. పి. ఓ. కృష్ణం రాజు, ఉపాధి హామీ సిబ్బంది, పంచయతీ రాజ్ ఇంజనీర్ సిబ్బంది పాల్గొన్నారు

## కిర్లంపూడి జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



కిర్లంపూడి జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూగత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తామన్నారు. విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దుతామన్నారు. అందులో భాగంగానే గత ప్రభుత్వం అప్పటి సీఎం పేరుతో పెట్టిన పథకాల పేర్లకు స్వస్తి పలుకుతున్నామన్నారు. దాన గుణం సేవ నిరతి గల డొక్కా సీతమ్మ అనేకమంది అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణాని ఆమె పేరును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచరణలో తీసుకురావడం జరిగిందని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, దేవరపల్లి మూర్తి, మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ,పాల్గొన్నారు.

## పదవులు బాధ్యతను పెంచుతాయి !డాక్టర్ చప్పిడి
### అలయన్స్ ఉప గవర్నర్ గా పెంకె గోవిందరాజులు



ప్రజాభూమి ,రామచంద్రపురం.
పదవులు బాధ్యతలు పెంచుతాయని ప్రతి ఒక్కరు సమస్త పురోగతికి కష్టపడాలని మన సొంత ఇంటిని ఏ విధంగా చూసుకుంటామో సంస్థ అభివృద్ధికి కూడా అలాగే సహకరించాలని అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ లో అలయన్స్ 106 గవర్నర్ అలై వనము శ్రీనివాసరావు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని క్లబ్లు మంచి సర్వీస్ అందిస్తున్నాయని ఇంకా మంచి సర్వీసులు చేసి సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని అలాగే సంస్థకు మంచి పేరు తేవాలని సభ్యులను కోరారు జోన్ చైర్మన్లు రీజియన్ చైర్మన్లు డిస్ట్రిక్ట్ చైర్మన్లు వారి యొక్క రిపోర్టర్ను గవర్నర్కు అందించారు బెస్ట్ సర్వీస్ అవార్డులను గవర్నర్ అందించారు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ బుచ్చిరం మాట్లాడుతూ సంస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు ఫాస్ట్ గవర్నర్లు అరేయ్ వరలక్ష్మి మునిరెడ్డి ప్రసంగించారు 2024 25 ఉప గవర్నర్ గా శ్రీ పెంకె గోవిందరాజులు ఎన్నుకోవడం జరిగింది. ఈయన 25 26 గవర్నర్గా కొనసాగుతారు కార్యక్రమంలో ఉప గవర్నర్ కె వి వి సత్యనారాయణ దిలీప్ కుమార్ సదనాని సతీష్ దుర్గా సుభద్ర క్యాబినెట్ కార్యదర్శి కిరణ్ కోశాధికారి డాక్టర్ కృష్ణ ప్రసాద్ డాక్టర్ సన్యాసి పాత్రుడు డిస్ట్రిక్ట్ చైర్మన్లు పాల్గొన్నారు సేవా కార్యక్రమాలు చేసిన క్లబ్బులకు గవర్నర్ ప్రశంస పత్రాలు అందజేశారు తదుపరి జీవితకాల సభ్యులను ఎక్కువ జాయిన్ చేయాలని సూచించారు ట్రాక్టర్ చప్పుడు మాట్లాడుతూ మార్చి 22 23 24 చెన్నైలో జరిగే అంతర్జాతీయ సదస్సుకు అధ్యక్షులు,అందరూ రావాలని కోరారు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది

## బిజెపి కాజులూరు మండల అధ్యక్షులుగా శివాజీ ఏకగ్రీవం!
**జగన్నాథగిరిలో జరిగిన నూతన అధ్యక్షులు ఎన్నిక.**
**పలువురు శివాజీకి అభినందనలు శుభాకాంక్షలు.**



ప్రజాభూమి ,రామచంద్రపురం.
భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ జగన్నాధ్ గిరిలో నిర్వహించిన బిజెపి కాజులూరు మండల నూతన, మండల అధ్యక్షులు ఎన్నిక ఘనంగా జరిగింది . భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా బిజెపి ఎన్నికల పరిశీలకులు, పాలూరి సత్యానందం , నియోజకవర్గం పరిశీలకులు చాట్రాతి రాంబాబు, మండల ఆర్వో కొట్టువాడ హరిబాబు , ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల నూతన అధ్యక్ష ఎన్నిక ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఏకగ్రీవంగా కాజులూరు మండల నూతన అధ్యక్షునిగా పుణ్యమంతుల శివాజీని ఎన్నుకున్నారు.తొలుత జగన్నాదగిరి ఎంపీటీసి, జిల్లా కార్యదర్శి కొప్పను లక్ష్మీ ప్రపోజ్ చేయగా ఇక్కడకు హాజరై బిజెపి శ్రేణులు అందరూ సమర్ధించి శివాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల ఆర్వో పరిశీలకులు, ఈసంధర్భంగా తెలిరు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన శివాజీకి బిజెపి శ్రేణులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి స్వీట్లు పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో ఇప్పటివరకూ మండల అధ్యక్షులుగా బాద్యతలు చేపట్టి సమర్ధవంతంగా కాజులూరు బిజెపి శాఖని ఒక తాటిపై నడిపిన సలాది వీరబాబు ,రామచంద్రపురం నియోజకవర్గ కో కన్వీనర్ సలాది శేఖర్, టౌన్ మాజీ అధ్యక్షులు కేశవ రాఘవేంద్ర ,రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ ,మండపేట కన్వీనర్ కోటిపల్లి సాయిరామ్ ,జిల్లా స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ సతీష్ నాయుడు, నియోజకవర్గ స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ దేవుపట్టాభి, రామచంద్రపురం టౌన్ అధ్యక్షులు దునే శ్రీనివాస్ మండల యువమోర్చా అధ్యక్షులు నిమ్మన రాజేష్ ,జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ, జిల్లా కిసాన్ మోర్చా సెక్రెటరీ తలాటం వెంకటరమణ , పోలిశెట్టి శ్రీనివాస్ , పుణ్యమంతుల వీర లోవరాజు, నరేంద్ర యేసు రత్నం పోలింగ్ బూత్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కొండబాబును ఘనంగా సత్కరించిన గొల్లప్రోలు ఆర్యవైశ్య సంఘం, వాసవి సంఘం



ప్రజా భూమి జగ్గంపేట
స్థానిక సర్వీసు రోడ్ లోని శ్రీకాంప్లెక్స్ ఆవరణలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి భగవద్గీత జ్ఞాపిక అందించిన గొల్లప్రోలు ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి సంఘం ప్రముఖులు ఈ సందర్భంగా గొల్లప్రోలు వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కూచిమంచి పాపారావు మాట్లాడుతూ ప్రభుత్వం మా అందరి అభిమాన పాత్రుడు కొత్త కొండబాబును రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆర్యవైశ్యుల అభివృద్ధికి కొండబాబు కృషిచేసి ప్రభుత్వంతో పేద ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూచి మంచి పాపారావు, గొల్లపూడి భాస్కరం, గొల్లపూడి సాయి చలమయ్య, కేదారిశెట్టి నానాజీ, దంగేటి శ్రీరామ్ కృష్ణ, దుర్గపు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీబాయి పులే జయంతి వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం
సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను మినీ గురుకులం రేకపల్లి వి ఆర్ పురం నందు యుటిఎఫ్ మండల సహ అధ్యక్షురాలు ఎం విజయ ఆధ్వర్యంలో, యుటిఎఫ్ మండల మహిళా సబ్ కమిటీ కన్వీనర్ టి విజయ్ కుమారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎం విజయ గారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న మహిళా ఉపాధ్యాయులందరూ శ్రీ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు బాలికల విద్యను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారం శారద, తుర్రం మీనా, కట్టం పోచమ్మ, సోడి రమ్య, వరలక్ష్మి, మినీ గురుకులం పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మీ చెత్త.. మీదే బాధ్యత "స్వచ్ఛత సర్వేక్షన్ 2025" రిటర్న్ గిఫ్ట్ 2.0 కార్యక్రమం

**వ్యర్థాలను రోడ్డు పై పడవేసినా టీ స్టాల్ కి రిటర్న్ గిఫ్ట్ ఆల్ఫా రెస్టారెంట్, బాబా టీ స్టాల్ వారి నుండి రెండు వేల రూపాయల చొప్పున అపరాధ రుసుం వసూలు - మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్**





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రత పాటించడంపై వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాల్సి ఉంటుందని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన గార్గ్ విజ్ఞప్తి చేశారు.శనివారం "స్వచ్ఛత సర్వేక్షన్ 2025" కార్యక్రమంలో భాగంగా నగరంలో శానిటేషన్ నిర్వహణ పై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కేతన గార్గ్ వివరాలు తెలియ చేస్తూ, మనం నివసించే ప్రాంతం, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరిపై సామాజిక బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా టీ స్టాల్, హోటల్స్ , వివిధ వ్యాపారాలు నిర్వహించే వారు నుంచి వొచ్చే వ్యర్థాలను వారే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ ను పరిశుభ్రత కలిగిన నగరంగా "స్వచ్ఛత సర్వేక్షన్ 2025" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. నగరంలో క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎవరైతే వారి ద్వారా విడుదలయ్యే వ్యర్థాలను ఒద్దిక చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా ఈ నియమాన్ని పాటించని యెడల, "రిటర్న్ గిఫ్ట్ 2.0"" కార్యక్రమం కింద వారికే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా వారిలో చైతన్యం కలిగించే విధంగా అడుగులు వేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గా కేతన గార్గ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సందర్భాలు ఉత్పన్నం కారాదనే లక్ష్యంగా, నగరపాలక సంస్థ ను పరిశుభ్రమైన నగరం గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు, ప్రతి ఒక్కరు తమ వంతుగా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.కోయంబత్తూరు కాఫీ షాప్ ఎదురుగా నిర్లక్ష్యంగా పడవేసిన ఖాళీ కప్పులను షాప్ లో సానిటి వర్కర్లు వెయ్యడం జరిగింది. మరో సారి ఇదీ పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించాం 19 వ డివిజన్ రైల్వే స్టేషను ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ బాబా టీ స్టాల్, మమత హోటల్, ఆల్ఫా రెస్టారెంట్, కోయం బత్తూరు కాఫీ షాప్ పరిసరాలను పరిశీలించి, శుభ్రత పాటించాలనీ పేర్కొనడం తో పాటు ఆల్ఫా రెస్టారెంట్, బాబా టీ స్టాల్ వారికి రెండు వేల రూపాయల చొప్పున అపరాధ రుసుం వెయ్యడం జరిగింది.ఈ పర్యటన లో మునిసిపల్ అధికారులు డా వి వినూత్న, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## భూవివాద పరిష్కారాలకే రెవిన్యూ సదస్సులు: కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి, రామచంద్రపురం.
గ్రామస్థాయిలో భూవివాదాలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం ఆయన రామచంద్రపురం మండలం నెలపర్తిపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయిలో డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ముందస్తుగానే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత అధికారులంతా పాల్గొని 22 ఏ, ఫ్రీ హోల్డ్, భూ ఆక్రమణలపై ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలే కాకుండా ఇతర సమస్యలున్నా రెవెన్యూ సదస్సుల్లో అధికారుల దృష్టికి తీసుకొస్తే సంబంధిత శాఖల అధికారులకు అర్జీను పంపి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. గతంలో జరిపిన రీసర్వే కార్యక్రమం



కారణంగా ప్రజలు ఇబ్బం దులు పడ్డారన్నారు. రీసర్వే చేయడం ద్వారా ఎదురైనా ఇబ్బందులను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సుల కార్య క్రమం నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలులోకి వచ్చి ఉంటే రైతుల భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు రైతులు వద్ద లేకుండే పరిస్థితి ఏర్పడేదని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్షన్ రద్దు చేశామని మంత్రి గుర్తు చేశారు. అనంతరం మంత్రి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో రామచంద్ర పురం ఆర్డీవో దేవరకొండ అఖిల, రామచంద్ర పురం తహసిల్దార్ సావిత్రి, ప్రజా ప్రతినిధులు ,కూటమి



శ్రేణులు అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సు రూట్ ప్రారంభించిన మంత్రి సుభాష్.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం రామచంద్రపురం మండలం నెలపర్తిపాడు గ్రామంలో నెలపర్తిపాడు నుంచి ద్రాక్షారామం మీదుగా రాజమండ్రి వెళ్లే నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు రూటును ప్రారంభించారు. నెలపర్తిపాడు గ్రామ ప్రజలందరూ ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈసంధర్భంగా చూచించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో డి అఖిల, ఆర్టీసీ డిపిటిఓ శ్రీనివాస్, నెలపర్తిపాడు సర్పంచ్ రాయుడు సీతామాలక్ష్మి ,కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులు కట్టలేదని విద్యార్థులను వేధిస్తే యాజమాన్యాలపై చర్యలు.

**ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం మంజూరు చేస్తుంది.**
**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి సుభాష్**

ప్రజాభూమి,రామచంద్రపురం.
విద్యార్థులను ఫీజుల పేరుతో వేధిస్తే ఉపేక్షించేది లేదని, వారికి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం జూనియర్ కళాశాలలో స్వర్గీయ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఆచరణలో అమలు చేస్తున్నామని, మాట మీద నిలబడే మంచి ప్రభుత్వం మీ ప్రభుత్వం మని పేర్కొన్నారు. రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లక్షా 48 వేల 419 మంది విద్యార్థులకు ఈ పథకం అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల హాజరు పెంచేందుకు, మంచి ఫలితాలు సాధించేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు కలిసి భోజనాలు



చేయడం ద్వారా వారిలో ఐక్యమత్యం బలపడుతుందన్నారు. ఈ పథకానికి ప్రస్తుతం రూ. 27.39 కోట్లు ఖర్చు చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో రూ. 85.84 కోట్లు ఖర్చు చేయ నున్నట్టు మంత్రి సుభాష్ ప్రకటించారు. విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని, జూన్ నాటికి 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తామని అన్నారు.
వచ్చే విద్యా సంవత్సరం లోగా మెగా డిఎస్సీ నియామకాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. విద్యను



మించిన సంపద మరొకటి లేదని, ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలని మంత్రి సుభాష్ ఈసందర్భంగా ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు మీచేతుల్లోనే ఉందని,కష్టపడి చదివి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మంత్రి సుభాష్ సూచించారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి నాయకులు, అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థులలో నిమ్మిడికృతమై ఉన్న మేధస్సుకు పదును పెడతాయి

**పోటీ తత్వంతో ఇటువంటి సైన్స్ పేర్ లలో విద్యార్థులు భాగస్వాములు కావాలి**
**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో నిమిడికృతమైన మేధస్సుకు పదును పెడతాయని, పోటీ తత్వంతో ఇటువంటి సైన్స్ ఫేర్ లలో విధ్యార్థులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపు ఇచ్చారు. శనివారం ఉదయం శ్రీ సత్య సాయి గురుకుల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తూర్పు గోదావరి జిల్లా – జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన – సౌత్ ఇండియా సైన్స్ ఫెస్ట్ " 87 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో విజ్ఞాన ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా కలెక్టరు పి ప్రశాంతి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి లు హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి విద్యార్థులచే రూపొందించిన ప్రాజెక్టు లని పరిశీలించి, అభినందించడం జరిగింది. ఇటువంటి ప్రదర్శనలు ఒకరోజు కాకుండ కనీసం మూడు రోజుల పాటు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిజిక్స్, రసాయన శాస్త్రం , గణితం , ఎర్త్/స్పేస్ సైన్స్ , ఎన్విరాన్మెంటల్ సైన్స్ , ఇంజినీరింగ్ , బయో సైన్స్ / బయో కెమిస్ట్రీ , కంప్యూటర్ సైన్స్ అంశాలపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన వాటిని పరిశీలించి, వారి ఆలోచనలు తెలుసుకున్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను, సైన్సు ప్రదర్శన జెండాని ఎగురు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, మీ విజ్ఞానాన్ని, ఆవిష్కరణ లను దేశ, జాతీ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేలా కృషి చేయాలన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించు కొవాలని , ఇటువంటి సైన్స్ ప్రదర్శనలలో విద్యార్థులు పాల్గొనటం ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించడం కు దోహదం చేస్తాయని తెలిపారు. ఇదే స్కూల్ లో చదివిన విద్యార్థిగా గర్వ పడుతున్నాను. మాతృ భాష మీద పట్టు సాధించేలా విద్యార్థులు కృషి చేయాలి. ఇంగ్లీష్ మీడియం కేవలం ఒక వారధి మాత్రమే అన్నారు. సైన్స్ ప్రదర్శన ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దాతృత్వం కలిగి ఉండాలని, వారు సంపాదించే మొత్తంలో ఎంతో కొంత సమాజానికి ఖర్చు చెయ్యాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, నూతన ఆవిష్కరణలకు ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల మేధస్సుకు పదును పెడతాయని తెలిపారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారి విద్యార్థుల ప్రాజెక్ట్ ఆసక్తి రేకెత్తించే విధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా పాఠశాల విద్యా అధికారి కె. వాసుదేవరావు మాట్లాడుతూ, ప్రతి మండలం నుంచి మూడు ప్రదర్శనలు జిల్లా స్థాయి కి ఎంపికైనట్లు తెలిపారు. మొత్తం 19 మంది బృందాలు గ్రూప్ కేటగిరి ఇద్దరు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు , వ్యక్తిగత విభాగంలో 19 మంది, ఉపాధ్యాయ కేటగిరి లో 19 మంది ప్రదర్శన ఏర్పాటు చేశారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ నుంచి 30 ప్రాజెక్ట్స్ లు ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం 500 ప్రదర్శనలు 800 మంది భాగస్వామ్యం తో పోటీ పడినట్లు, వాటిలో ఉత్తమమైన వాటిని రాష్ట్ర స్థాయికి పంపానున్నట్లు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి కె .వాసుదేవ రావు, సమగ్ర శిక్షా జిల్లా ప్రాజె క్టు కో ఆర్డినేటర్ ఎస్. సుభాషిణి, ఏ ఎమ్ వో గౌరీ శంకర రావు, సి ఎమ్ వో కె శ్రీనివాసరా వు, జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ ఎస్ నెహ్రూ, రూరల్ ఎమ్ ఈ. వో ఏ. దుర్గా తులసిదాస్, డి సి ఈ బి సెక్రెటరీ దేవా అనిత, శ్రీ సత్యసాయి గురుకులం కరెస్పాండెంట్ శ్యామ్ సుందర్, ప్రిన్సిపల్ గురయ్య తదితరు లు పాల్గొన్నారు



## హైందవ శంఖారావం బహిరంగ సభకు తరలివెళ్లిన హిందుబంధువులు

### జండా ఊపి బస్సును ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

నేడు విజయవాడలోజరగబోయే హైందవ శంఖా రావం బహిరంగ సభ కు భారీగా పులివెందుల నియోజకవర్గం నుంచి పల్లె పల్లె నుంచి కదిలి వచ్చిన హిందూ బంధువులు శనివారం పార్నపల్లి రోడ్డు లోనిసరస్వతి విద్యా మందిరం వద్దకు చేరుకున్నారు. హైందవ శంఖారావానికి వెళ్తున్న బస్సులను జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి విద్యా మందిరం నుండి బయలుదేరిన బస్సులు ఎర్రగుంట్ల చేరుకుం టాయన్నారు. అక్కడ నుంచి హిందూ బంధువులు స్పెషల్ ట్రెయిన్ లోవిజయవాడ చేరుకొనిఅక్కడ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే హైందవ శంఖారావం సభకు హాజరవుతారన్నారు. పులివెం దుల నియోజకవర్గం నుండి మద్దతు తెలియచేయ డం కొరకు వందలాది హిందువు బందువులు తరలి వెళ్లారన్నారు.

## వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా కోళ్ల భాస్కర్



ప్రజాభూమి పులివెందుల టౌన్

వైకాపాఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పులివెందులకు చెందిన కోళ్ల భాస్కర్ ను అధిష్టానం నియమించినట్టు ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40ఏళ్ల నుంచి వైఎస్ కుటుంబాన్ని నమ్ముకొని, పార్టీ కార్యకర్తగా విశ్వాసంతో ఉన్న తనకు వైసీపీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ నియమించడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ పదవి కట్టబెట్టినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపీ అవినాష్ రెడ్డికి, వైయస్ మనోహర్ రెడ్డికి, వైయస్ మదన్మోహన్ రెడ్డికి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తా అన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి





ప్రజాభూమి పోరుమామిళ్ల:

డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి. భాష, పోరుమామిళ్ల, రంగసముద్రం సర్పంచ్ లు యనమల సుధాకర్ నాయుడు, చిత్తా రవి ప్రకాష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, రవిచంద్ర రెడ్డి, ఎంపీటీసీ చంద్రాయుడు, షేక్ మస్తాన్, నారాయణరెడ్డి, గంగయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ రామిరెడ్డి, కాలేజీ సిబ్బంది, వివిధ శాఖ ఉన్నతాధికారులు, పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట మునిగి వ్యక్తి మృతి



ప్రజాభూమి, పులివెందుల

మేతకు వెళ్లిన పశువులు ఇంటికి రాలేదని, వాగులో నీటిలో ఉన్నాయేమోనని , వాగులోకి దిగి నీట మునిగి ముస్తఫా(55) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన పులివెందులలో చోటు చేసుకుం ది.పులివెందుల పట్టణానికి చెందిన ముస్తఫా అనే వ్యక్తికి బంధువులు ఎవరూ లేకపోవడంతో పట్ట ణంలోని సుబ్బరాయుడు అనే వ్యక్తి వద్ద ఉంటూ ఆయనకు చెందిన పశువులను మేపుకుంటూ జీవనం కొనసాగించేవారు .అయితే శనివారం యధావిధిగా పశువులను మేతకు తోలుకు వెళ్లాడు . మేతకు వెళ్లిన రెండు పశువులు ఇంటికి రాకపోవడంతో నీటిలో ఉన్నాయని రోటరీ పురం సమీపంలో ఉన్న వంకలో దిగడంతో, వంకలో బుడద ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై విష్ణు నారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని, మృతి చెందిన ముస్తఫా మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విష్ణు నారాయణ తెలిపారు.

## మహిళలను అవమానకరంగా మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి



ప్రజాభూమి, పోరుమామిళ్ల :

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకురాళ్లు మాధవి లత, సాధినేని యామినికి చెంపలేసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలి, అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ అధిష్టానం వెంటనే అతని సస్పెండ్ చేయాలి, భారతీయ జనతా పార్టీని బజరంగదళ్ ను. మా పార్టీ మహిళలను ఒక ప్రజా ప్రతినిధి అయి ఉండి ఇంత బాధ్యతాయుతంగా ఇంత పచ్చి బూతులు మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి లేకపోతే భారతీయ జనతా పార్టీ ఒక్కొక్క కార్యకర్తలో వీర శివాజీని చూస్తారు అని నారోజు రమణాచారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భారతీయ జనతా పార్టీ తెలియజేశారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పోరెడ్డి నరసింహారెడ్డి



ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రొద్దుటూరు కు చెందిన పోరెడ్డి నరసింహారెడ్డి నియమితులయ్యారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో ప్రొద్దుటూరు నేతకు ప్రాధాన్య కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా సీనియర్ నేత పోరెడ్డి నరసింహారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర పార్టీ జాబితా విడుదల చేసింది. మొన్నటి వరకు రాష్ట్ర ప్రత్యేక అదనపు కార్యదర్శిగా, నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకులుగా పోరెడ్డి పార్టీ కోసం పని చేశారు. ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు కు ప్రధాన అనుచరుడిగా ఉంటూ ప్రొద్దుటూరు వైసీపీలో కీలక భూమిక పోషించిన పోరెడ్డికి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం పై పలువురు హర్షం వ్యక్తం చేశారు. కాగా ఈ విషయమై పోరెడ్డి నరసింహారెడ్డి స్పందిస్తూ తన మీద అపారమైన నమ్మకంతో కడప జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు రాష్ట్ర సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి మరియు పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డికి మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మరియు కమలాపురం మాజీ శాసనసభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు పోచిమరెడ్డి రవీంద్రనాథరెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ ప్రజల పరస్పర సహకారం తోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

**వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ కిషోర్ బాబు**

**జాతీయ సేవా పథకం దత్తత సేవలు గ్రామ ప్రజల చైతన్య దీపికలు**

**కౌన్సిలర్ గంగా మహేశ్వర్ రెడ్డి**




ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర , సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా ఏడు రోజుల పాటు 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహించనున్నారు. అందులో మొదటి రోజులో భాగంగా జాతీయ సేవా పథకం యొక్క ప్రత్యేక శిభిరము ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. కిశోర్ బాబు, అసోసియేట్ డీన్, వ్యవసాయ కళాశాల, పులివెందుల, విశిష్ట అతిథిగా మారతమ్మ, ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ హైస్కూల్, బ్రాహ్మణపల్లి గౌరవ అతిధిగా వార్డ్ కౌన్సిలర్ గంగా మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రత్యేక శిభిరంలో భాగంగా ఏడు రోజులు జరగబోయే వివిధ కార్యకలాపాల వివరాలు తెలిపి, కళాశాల దత్తత గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్.మాధవ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామస్థులతో మమేకం అయ్యి వారి సమస్యల పరిష్కారానికి తమ వంతుగా ప్రయత్నిస్తారని గ్రామస్థులకు తెలియచేసారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్. కిశోర్ బాబు నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చేసే జాతియ సేవా పథకం యొక్క గొప్పదనం మరియు ఆవశ్యకత గురించి సభలో ప్రసంగించారు. విశిష్ట అతిధి మారతమ్మ మరియు గౌరవ అతిధిగా వచ్చిన కౌన్సిలర్ గంగా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల వారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు కార్యక్రమాన్ని ఉద్దేశించి సభలో మాట్లాడారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామంలోని సమస్యలు, వారి జీవన విధానం మీద సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్.జయమ్మ, కళాశాల అధ్యాపకులు అరుణ,డాక్టర్ కీర్తి రెడ్డి,డాక్టర్.రాజేష్, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ బాషా, పీ.డి డాక్టర్. రాజశేఖర్, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఆయిల్ బాల్స్ సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



ప్రజాభూమి, పులివెందుల

నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుమ్మలపల్లె, పులివెందుల అర్బన్ పరిధిలోని జయమ్మ కాలనీ లో నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ శనివారం వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాలు ఇవ్వడంతో ఇందుకోసం అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు ఆయన తెలిపారు. ఆయిల్ బాల్స్ ను మురుగునీటి లో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు ఆయన తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో, పెద్ద పెద్ద మురికి కాలువలో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల లార్వా (గుడ్డు)ని నివారించేందు కు ఆయిల్ బాల్స్ వేయించమన్నారు. ఇలా చేయడం వల్ల ఆయిల్ బాల్స్ నుండి ఆయిల్ అనేది విడుదల అయ్యి దాని యొక్క చమురు నీటి పైన ఒక చిన్న పొర లాగా ఏర్పడి దోమల యొక్క లార్వా పుట్టుక దశలోనే తొలగించబడు తుందని తెలిపారు. ఆయా ప్రదేశాల్లో పదుల సంఖ్యలో ఆయిల్ బాల్స్ ను వదిలినట్లు ఆయన వివరించారు. దోమల నివారణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు ఇప్పటికే పలు గ్రామాలలో అయిల్ బాల్స్ చేయించినట్లు వివరిం చారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, చెత్తాచెదారం మురికి కాల్వలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సునీతా, ప్రశాంతి ఆశా కార్యకర్తలు సురేఖ, పద్మావతి పాల్గొన్నారు.

## వేముల జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం





ప్రజాభూమి, పులివెందుల(వేముల)

వేముల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం ఘనంగా ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పార్థసారథి రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీ డియట్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉచిత పాఠ్య మరియు నోట్స్ పుస్తకాలను, కిట్స్ ను విద్యా సంవ త్సర ప్రారంభంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు అందజేసిందని,ప్రస్తుతం ప్రభుత్వ జూనియ ర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకంను ప్రతిష్టాత్మకంగా నేడు ప్రారంభించిందని తెలియజేశారు. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 478 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఎం రామ సుబ్బయ్య మాట్లాడుతూ ఈ పథకం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద మరియు దిగువ మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రయోజనకారి అని తెలియజేశారు. ఈ పథకం వలన ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరశాతం గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథిగా విచ్చేసిన స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లా డుతూ విద్యార్థిని విద్యార్థులు వారి విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగంచేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను పొందాలని ఆకాంక్షించారు. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక మండల రెవెన్యూ అధికారి శ్రీమతి ఇందిరా గాంధీ, మండల విద్యాశాఖ అధి కారి ఎస్ చంద్రశేఖరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నాగిరెడ్డి, విద్యా ర్థిని విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

### - ఇంటర్ విద్యలో మధ్యాహ్న భోజన అమలు కూటమి ప్రభుత్వ ఘనత



ప్రజాభూమి,వేంపల్లె,

డొక్కా సితమ్మ మధ్యాహ్న భోజనాన్ని స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రారంభించారు. శనివారం ఆ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. అలాగే మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, వీటిపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల్లో డ్రాపౌట్ తగ్గించాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. నాణ్యమైన ఆహారం, నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. అలాగే విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుంటూ... తమ కళల సాకారం దిశగా అడుగులు వేయాలన్నారు. మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని, విద్యార్థులకు ప్రయోజనాలు కల్పించ డమే ప్రభుత్వ లక్ష్య మన్నారు. పేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో లేదని, ఈ అవకాశాన్ని స ద్వ ని యో గం చేసుకోవాలని కోరారు. పరిక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ఆర్జేడీ రవి, ఎమ్ఎస్ఓ అర్జున్ రావు, ఎంపిడిఓ కుళాయమ్మ, నాయకులు జీవి రమణ, జయచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, దాసరి రవిశంకర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి మున్సిపల్ చైర్మన్**

విద్యార్థులకు ఇంటర్ దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ విద్యార్థులకు సూచించారు జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ భోజన పథకం ప్రారంభోత్సవంలో మరో ముఖ్యఅతిథిగా హాజరైన వరప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఇంకా ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. విద్యను ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు.

## గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న జడ్పీ సీఈవో

ప్రజాభూమి, చక్రాయపేట

చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామిని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ దర్శించుకున్నారు. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువా కప్పి సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరులో పారిశుధ్యం మెరుగయ్యేందుకు ప్రజలు సహకరించాలి



ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

ప్రొద్దుటూరులో పారిశుధ్యం మెరుగయ్యేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. కమిషనర్ పట్టణ పర్యటనలో భాగంగా శనివారం స్థానిక రామేశ్వరం రోడ్డు లోని జవహర్ స్కూల్ వద్ద ఉన్న కాలువ యందు పేరుకుపోయిన చెత్తను పరిశుద్ధ కార్మికులచే తొలగించారు. అలాగే గాంధీ రోడ్డులోని యస్ బిఐ బ్యాంక్ వద్ద ఉన్న ఓ హెూటల్ నందు120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న కవర్లను అమ్ముతున్నందువలన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని హెచ్చరించారు. మరియు గాంధీ రోడ్ లోని రోటరీ క్లబ్ దగ్గర వద్ద ఉన్న కూరగాయల దుకాణం వారు కాల్వ పైకి పెట్టిన దుకాణాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎం గోవింద్ రెడ్డి, యస్ నూర్ భాష పాల్గొన్నారు.

ప్రజాభూమి


# కడవకల్లు గ్రామంలో సమస్యలు పరిష్కరించండి

## ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.టి రామాంజనేయులు.

ప్రజాభూమి,పుట్లూరు.



కడవకల్లు గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు కడవకల్లు గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించడం జరిగినది. గ్రామ పెద్దలు బి.వెంకటరామిరెడ్డీ , గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,తలారి శివకేశవ బాల నరసింహుడు,మరియు గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో 18/01/25 నుంచి 19/01/25 తేది వరకు గ్రామ పెద్దల ఆద్వర్యంలో ఒక పెద్ద జాతర లాగా పెద్దమ్మ తల్లి దేవర జరుగుచున్నది కావున మా గ్రామంలో గతంలో కొన్ని సంవత్సరాల క్రితం వీది లైట్లు ఏర్పాటు చేశారు అప్పటి నుంచి ఇప్పటిదాకా చాలా చోట్ల ఆ వీది లైట్లు సగానికిపైగా పని చేయడం లేదు వెంటనే గ్రామంలోని అన్ని వీదుల్లో ప్రతి స్తంభానికి వీది లైట్లు మరమ్మతులు చేయాలని, అలాగే గ్రామంలో ప్రతి ఇంటినుంచి ప్రభుత్వానికి పన్నులు రూపకంలో ఇంటి పన్ను కోలాయి పన్ను అంటూ ప్రతి సంవత్సరం ప్రజలతో పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు కానీ ఏ ఇంటికైనా పంచాయతీ వారి తరుపున మంచినీటి కోలాయి ఏర్పాటు చేశారా చేయలేదు, వెంటనే గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి కోలాయి ఏర్పాటు చేయాలని, పంచాయతీ వారి ఆధ్వర్యంలో లోనే వీధులన్నీ సుబ్రంచేయాలి , గ్రామంలో ఇండ్ల మద్యన దారులకు ఇరువైపులా ఉన్న కంప చెట్లును తీసి వేయాలని ఈ పనులన్నీ గ్రామంలో జరుగు దేవర కల్లా పూర్తి చేయాలని మేము కోరుచున్నాము ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఎన్.గోపాలకృష్ణ, మండల నాయకులు చిన్న కుళ్ళాయప్ప,పాల్గొన్నారు

# ఆపద్బాంధవుడు బాలు గోవిందు

## అన్నార్తులకు అండగా సేవా కార్యక్రమాలు


ప్రజా భూమి తుని



తొండంగి మండలం గొర్సపాలెం తెలుగు యువత నాయకుడు యనమల బాల గోవిందు ఎవరికి ఏకష్ట మొచ్చినా నేనున్నానని భరోసా ఇస్తూ చేతనైన సాయం అందించడంలో ముందు వరసలో నిలుస్తారు.బాధిత కుటుంబా లకు మనోధైర్యం నింపి బాసటగా నిలిచే బాలగోవిందు సేవాకార్యక్రమాలు మండలంలో ప్రశంసలు అందుకుంటాయి.ఇందులో భాగంగా పాత కోదాడ గ్రామానికి చెందిన దెయ్యాల నాగేశ్వర్రావు సతీమణి మృతి చెందడంతో మృతిరాలి కుటుంబాన్ని గ్రామపెద్దలు తో పరామర్శించారు. యనమల బాల గోవిందు నిత్యావసరాలు కొంచెం ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలలో బి.సింహాచలంమాజీ సర్పంచ్ బి.కృష్ణ,పెదనాగేశ్వర్రావు ఎలియా, తాతాజీ పాల్గొన్నారు

# జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా( డి.ఐ.ఓ) పదోన్నత లభించింది. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఆయనకు పదోన్నతి ఉత్తర్వులు అందాయి. డాక్టర్ శ్రీనివాసరెడ్డి పుట్టపర్తిలోని జిల్లావైద్యాఆరోగ్య శాఖధికారి కార్యాలయంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీకాల నిర్వహణ ఆరోగ్యకర సమాజానికి నాంది అన్నారు. గతంలో మశూచి, కలరా, పోలియో లాంటి రోగాలను కూడా టీకాల ద్వారానే అరికట్టామని, జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో నివసించే ప్రతి చిన్నారికి వైద్య సిబ్బందిద్వారా టీకాలు అందించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. సమాజ హితం కోసం నిర్వహించే ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పరిగి రోడ్డులో ఈ నెల 6,7 వ తేదీలలో ముస్లిం మైనారిటీలు నిర్వహించే ఇస్తేమా ఏర్పాట్లను వైకాపా నాయకులు శనివారం పరిశీలించారు. పెద్ద ఎత్తున ఇస్తేమా నిర్వహిస్తున్న నేపథ్యంలో వైకాపా నాయకులు వేణు రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు అక్కడికి వెళ్లి ఏర్పాట్లను మతపెద్దలతో అడిగి తెలుసుకున్నారు. అక్కడ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఇస్తేమా కోసం వచ్చే మైనారిటీల భోజనం స్టాళ్లు, పార్కింగ్ తదితర ప్రాంతాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు సాదిక్, ముతవల్లీలు బాష, రఫిక్, ఖలీం, హుమయూన్, వైకాపా జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.ఏ.శివ, నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, నాయకులు డిష్ నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి , అయూబ్ బేగ్, ఫారూక్, ఆసిఫ్ ఖాన్, డిష్ చాందు, దాదు, నాయకులు సడ్లపల్లి శబరీష్ రెడ్డి, షేక్ బాబా పాల్గొన్నారు.

# అన్నదానానికి దాతల సహకారం ఎనలేనిది

## -ముగిసిన అయ్యప్పల అన్నదానం-దాతలకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారుల అన్నదానం కోసం దాతల సహకారం ఎనలేనిదని వక్తలు పేర్కొన్నారు. అయ్యప్ప మాలధారుల కోసం దేవాలయంలో గత 48 రోజులుగా నిర్వహిస్తున్న మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా దేవాలయంలో మూలవిరాట్ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, అయ్యప్ప మాలధారుల అన్నదానం కోసం దాతల సేవలు మరువలేనిదిగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం అన్నదాన భవనంలో గత 48 రోజులుగా మాలధారణ స్వాములకు భిక్ష మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దాతల సహకారంతో, సేవకులు సేవా స్ఫూర్తి తో, భక్తుల భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక చింతనతో జరిగిన కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ సహకరించాలని కొనియాడారు .ప్రతిరోజు వెయ్యి మంది దాకా హాజరై ఆధ్యాత్మిక చింతనతో కార్యక్రమంలో పాల్గొన్నారని, కుల అనంతరం విరాళాలు ఇచ్చిన పలువురు దాతలను సన్మానించారు.ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ జేవి.అనిల్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, అమర్నాథ్, భాస్కర్, కౌన్సిలర్ అయూబ్, కమిటీ సభ్యులు శ్రీకాంత్, చిరంజీవి, ఆటో సంజీవ, కొండయ్య, నారాయణప్ప, రామాంజి, నరసింహులు, హనుమంతు, వెంకటేష్, మంజు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**- చట్టంపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలు పరిచే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం (పిసి అండ్ పిఎన్డిటి ఆక్ట్) అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ మీటింగ్ ను, ఏఆర్టి అండ్ సరోగసి యాక్ట్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి స్కాన్ సెంటర్ యాక్ట్ ప్రకారం నిర్వహించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఈ చట్టంపైన, పుట్టబోయే బిడ్డ ఆడైనా, మగైనా ఒకటే అను విషయాన్ని ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలకు స్కాన్ మిషన్స్ ద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికే తప్ప.. కడుపులో పెరుగుతున్నది ఆడ, మగ అని తెలుసుకోవడానికి కాదని అవగాహన కల్పించాలన్నారు. ఏ స్కానింగ్ సెంటర్లో అయినా లింగ నిర్ధారణ చేసినట్లయితే చట్ట ప్రకారం కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆడపిల్ల ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. జిల్లాలోని రైల్వే స్టేషన్స్, బస్టాండ్స్, సినిమా హాల్స్, మొదలగు పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపైన ప్రజలకు అవగాహన కోసం ఫ్లెక్సీ బోర్డ్స్ ను సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోను, పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా సరిహద్దు జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని వచ్చే నెలలో సంబంధిత వివరాలు వెల్లడించాలన్నారు. అధికారులంతా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు.కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి శోభారాణి మాట్లాడుతూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై ప్రస్తుత పరిస్థితుల్లో అవగాహన ఎంతో ముఖ్యమని, స్వచ్ఛంద సంస్థలతో కలిసి మారుమూల గ్రామాల్లో, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ నుంచి సహకారం అందిస్తామన్నారు. అధికారుల సమన్వయం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, స్త్రీ వ్యాధి నిపుణులు డా.శంషాద్ బేగం, పోలీస్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశులు, ఆర్డిటి సంస్థ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేశ్, రెడ్స్ సంస్థ భానూజ, మాస్ మీడియా అధికారి త్యాగరాజు, గంగాధర్, వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కార్యకర్తను పరామర్శించిన నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు మోతుకపల్లికి చెందిన వైసిపి సీనియర్ కార్యకర్త అశ్వర్థ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతుండటంతో విషయం తెలుసుకున్న నాయకులు శనివారం ఆయనను పరామర్శించారు. వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి తదితరులు మోతుకపల్లిలోని అశ్వర్థ నివాసానికి వెళ్లి అతడిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వైద్యానికి తనవంతుగా ఎప్పుడూ సహాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఏ శివ, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ,న్యాత రెడ్డి, నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, గోవిందప్ప, వెంకటేష్, రామకృష్ణ, మురళి, రామాంజినేయులు, ఆదినారాయణ, మధు ు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి నవీన్ నిశ్చల్ రూ. 50 వేల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

లేపాక్షి మండలం శిరివరం కోడి రంగనాథ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి వైకాపా నేత, మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ తన తండ్రి డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ పేరిట రూ. 50వేల వితరణ గావించారు. ఈ మేరకు శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులకు ఆ మొత్తాన్ని తన నివాసంలో నవీన్ అందజేశారు. ఆలయ నిర్మాణం కోసం నవీన్ ఆర్థిక సహకారం అందించడం పట్ల ఆలయ కమిటీ ప్రతిగధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేష్, సజ్జ కంఠప్ప, అశోక్, మంజునాథ్, కిష్టప్ప, నరేష్, నాగరాజు, హనుమంతప్ప, రామయ్య గౌడ్, నర్సీగౌడ్, కిష్టప్ప, తిమ్మారెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## -ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురంటౌన్



ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని టిడిపి నేతలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, ఎంఈఓ గంగప్పలతో పాటు టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువుకుని జీవితంలో మంచి ప్రయోజకులు కావాలని సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూనియర్ కళాశాలల్లో సైతం ప్రారంభించారని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కళాశాలలో కూడా నాణ్యమైన భోజనాన్ని అందించేవారమని, తిరిగి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసి జూనియర్ కళాశాల విద్యార్థులు కడుపు కొట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు చొరవతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందిస్తోందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు నాయకులు అన్నం వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టప్ప, అమరనాథ్, భాస్కర్, ప్రియా గంగాధర్, దుర్గా నవీన్, శ్రీధర్, ఆది నారాయణ, భాష, అన్వర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నాగమణి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ఫీజు వితరణ

## -కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల పరీక్ష ఫీజు కోసం పీహెచ్ కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రూ.10,000 వితరణ గావించారు. శనివారం ఎంజీఎం ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆ మొత్తాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్న ఉద్దేశంతో తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ సహకారాన్ని అందజేస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ట్రస్ట్ నిర్వహకులు ఆర్థిక సహకారం అందించడం పట్ల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రమణ, ఓరియంటల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పెన్నోబులం, కృష్ణమూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గోపాల్ రావు, కార్యదర్శి సుధీంద్ర, కోశాధికారి లక్ష్మీ, సభ్యులు హెచ్ఎం శ్రీనివాసమూర్తి, హెచ్. శ్రీకంఠశాస్త్రి, ఎం. లక్ష్మీనారాయణ, ప్రాణేష్ రావు, విశ్రాంత ఉపాధ్యాయులు సత్యనారాయణ శాస్త్రి, అశ్వర్థప్ప, బాలకంబన్న, వెంకట శివుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం మండల టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఎంఈఓ నాగరాజులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న పథకంలో భాగంగా శనివారం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాక ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని దిగ్విజయంగా అమలు చేస్తుందన్నారు.అందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అభి, ఉపాధ్యక్షులు దావూద్, కళాశాల ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ ఆశ్రమానికి నిత్యావసరాల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని హెచ్.డి.బి. ఫైనాన్స్ ఆధ్వర్యంలో శనివారం ప్రణామ్ సహస్ర అనాథ ఆశ్రమానికి నిత్యావసర వస్తువులను వితరణగా అందజేశారు. హెచ్.డి.బి ఫైనాన్స్ నిర్వాహకులు జెరిపిటి వేమయ్య, జార్షిశ్ భాష ఆధ్వర్యంలో రూ. పదివేల విలువ చేసే కంది బేడలు, కారంపొడి, ఉప్పు, రెండు బస్తాల బియ్యం, ఐదు లీటర్ల నూనె, ఐదు కిలోల రవ్వతో పాటు సోపులు, షాంపు, పేస్ట్, చక్కెర తదితర నిత్యావసరాలను ఆశ్రమ నిర్వాహకులు ఆదిత్య కు అందజేశారు. అనాథలను ఆదుకునేందుకు ఆశ్రమం నిర్వహిస్తుండడం పట్ల హెచ్.డి.బి. ఫైనాన్స్ ప్రతినిధులు అభినందించారు. అలాగే ఆశ్రమానికి నిత్యావసరాలను వితరణగా ఇవ్వడం పట్ల ఆదిత్య కృతజ్ఞతలు తెలిపారు.



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677